TELANGANA SHASANA SABHA

TELTEL/2016/68867

తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పోలగోని రాజేష్

రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను..

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక నెట్వర్క్ ఇంచార్జ్

పి.వెంకటేష్

9949360937,9100900931

Published from Hyderabad, Rangareddy, Nalgonda, Mahabubnagar, Khammam | సంపుటి : 2 | సంచిక : 96 | పేజీలు : 8 | మంగళవారం 10 సెప్టెంబర్ 2024 | వెల : 4/-

# నేతన్నలకు రుణమాఫీ

- ఐఐహెచ్‌టీని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి.. కీలక వ్యాఖ్యలు
- తెలంగాణ విద్యార్థులు ఏపీ, ఒడిశా రాష్ట్రాలకు వెళ్లి హ్యాండ్లూమ్ కోర్సులు చదవాల్సి వస్తోంది
- విద్యార్థుల సమయం వృథా కాకూడదు
- తెలుగు యూనివర్శిటీలో ఐఐహెచ్‌టీలో ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభిస్తాం
- నేతన్న కొండా లక్ష్మణ్ బాపూజీ వారసులు
- త్యాగాలు చేస్తే ఎలా వేలాది కోట్ల ఆస్తులు సంపాదించారు.



హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నాంపల్లిలో ఐఐహెచ్‌టీ (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ) వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐఐహెచ్‌టీని ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ విద్యార్థులు ఏపీ, ఒడిశా రాష్ట్రాలకు వెళ్లి హ్యాండ్లూమ్ కోర్సులు చదవాల్సి వస్తోందని అన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో మాట్లాడి ఐఐహెచ్‌టీకి అనుమతులు తెచుకున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు. విద్యార్థుల సమయం వృథా కాకూడదని, తెలుగు యూనివర్శిటీలో ఐఐహెచ్‌టీలో ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభిస్తామని చెప్పారు. వచ్చే ఏడాది ఐఐహెచ్‌టీని స్కిల్ యూనివర్సిటీకి తరలిస్తామని చెప్పారు. ఒక్కో విద్యార్థికి నెలకు 2500 స్టై ఫండ్ ఇస్తామని హామీ ఇచ్చారు. "గతంలో సినీ తళుకు బెళుకులు కూడా చేనేతకి తెచ్చారు. కానీ నేతన్నల రాత మారలేదు. గతంలో సిరిసిల్లలో కార్మికులకు బకాయిలు పెట్టారు. ఆ మొత్తం మేము అధికారంలోకి వచ్చాక విడుదల చేశాం. బతుకమ్మ చీరలకు కట్టుకునే స్థాయిలో నాణ్యత లేవు. మంచి డిజైన్‌తో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు ఒక్కొక్కరి ఏడాదికి 2 చీరలు ఇస్తాం. బతుకమ్మ చీరలు ఆగిపోయాయని - మిగతా3లో



## ప్రతీ హామీ అమలు చేసి తీరతాం

- ఏడున్నర లక్షల కోట్ల అప్పు పెట్టి తమ చేతిలో రాష్ట్రాన్ని పెట్టి పోయాడు కేసీఆర్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ హామీలను అమలు చేస్తున్నారు
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తుంది
- తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు



## మీ గొంతు తగ్గించుకోండి

- చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ వార్నింగ్
- గడిచిన రెండు గంటల నుంచి ఆయన్ని గమనిస్తున్నా
- గొంతును తగ్గించి మాట్లాడాలని హెచ్చరించారు
- ముగ్గురు జడ్జీల ముందు మీరు మాట్లాడుతున్నారు
- మీరేమి జనాలను ఉద్దేశించి మాట్లాడటం లేదు
- గట్టిగా వాదించిన ఓ లాయర్‌పై అసహనం


# కాంగ్రెస్‌లో ప్రోటోకాల్ రగడ

- సహజంగా ప్రోటోకాల్ విషయంలో విపక్షాలు విమర్శలు సంధిస్తుంటాయి
- కానీ,ఇక్కడ మాత్రం అధికార పార్టీ ఎమ్మెల్యేలే విపక్ష పాత్రను పోషించాల్సి వస్తోందంటున్నారు.
- వరుసగా ఒకరి తర్వాత మరొకరుగా అధికారులు, పోలీసుల వ్యవహారశైలిపై విమర్శలు సంధిస్తుండటంతో ప్రభుత్వంలో ఏం జరుగుతోందనే చర్చ



హైదరాబాద్

తెలంగాణ కాంగ్రెస్లో కొత్త తలనొప్పి మొదలైంది. తమ విషయంలో ప్రొటోకాల్ పాటించడం లేదని అధికార పార్టీ ఎమ్మెల్యేలే రచ్చ చేస్తుండటం పార్టీ పరువును బజారుకీడ్చుతోంది. సహజంగా ప్రొటోకాల్ విషయంలో విపక్షాలు విమర్శలు సంధిస్తుంటాయి. కానీ,ఇక్కడ మాత్రం అధికార పార్టీ ఎమ్మెల్యేలే విపక్ష పాత్రను పోషించాల్సి వస్తోందంటున్నారు. వరుసగా ఒకరి తర్వాత మరొకరుగా అధికారులు, పోలీసుల వ్యవహారశైలిపై విమర్శలు సంధిస్తుండటంతో ప్రభుత్వంలో ఏం జరుగుతోందనే - మిగతా3లో



## నేను పెట్రోల్, డీజిల్ వాహనాలకు వ్యతిరేకం కాదు

- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ
- గ్రీన్ ఎనర్జీ మార్చేందుకు తప్పనిసరి చేయనవ్వటికీ.. మార్కెట్ శక్తులు మార్పును నడిపిస్తాయి
- పెట్రోల్‌తో నడిచే మోడల్స్‌తో పోలిస్తే 40శాతం పొదుపు చేయవచ్చు
- ఎలక్ట్రిక్ వాహనాలు 60శాతం వరకు ఎక్కువ ఖర్చు కూడుకున్నవి



## మరో వైరస్‌ను గుర్తించిన చైనా

- మెదడుని దెబ్బతీసే లక్షణాలు గుర్తింపు
- వెట్‌ల్యాండ్ అనే ప్రమాదకర వైరస్‌ను గుర్తించిన చైనా
- 2019 జూన్‌లో తొలిసారి గుర్తింపు
- 'ది న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్'లో ప్రచురితమైన అధ్యయనం

## హైడ్రా పేరుతో ప్రభుత్వం హైడ్రామాలాడుతోంది



- కూల్చివేతలు... హైడ్రాపై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు
- వ్యాపారుల దుకాణాలు, పేదల ఇళ్లు కూల్చుతున్నారని ఆగ్రహం
- అనుమతులు ఇచ్చిన వారిని ఏమీ చేయడం లేదని మండిపాటు
- హైడ్రా పేరుతో హామీల నుంచి దృష్టి మళ్లిస్తున్నారన్న బండి సంజయ్

# పార్టీ మారిన ఎమ్మెల్యేలకు షాక్

- పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసులో హైకోర్టు కీలక తీర్పు..
- సదరు ఎమ్మెల్యేలపై నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయ కార్యదర్శిని ఆదేశం
- లేకపోతే సుమోటోగా కేసు స్వీకరించి మళ్లీ విచారణ ప్రారంభిస్తామని హైకోర్టు స్పష్టం



హైదరాబాద్

పార్టీ మారిన ఎమ్మెల్యేలకు షాక్ ఇచ్చే తీర్పునిచ్చింది తెలంగాణ హైకోర్టు. సదరు ఎమ్మెల్యేలపై నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయ కార్యదర్శిని ఆదేశించింది హైకోర్టు ధర్మాసనం. తాము చెప్పినట్లుగా నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోకపోతే.. సుమోటోగా కేసు స్వీకరించి మళ్లీ విచారణ ప్రారంభిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. కోర్టు తీర్పుతో బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన - మిగతా3లో

# మీ గొంతు తగ్గించుకోండి

**ఢిల్లీ :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ అభయ హత్యాచార ఘటనపై సోమవారం విచారించారు. ఈ క్రమంలో గట్టిగా వాదించిన ఓ లాయర్‌పై అసహనం వ్యక్తం చేశారు. గొంతు తగ్గించుకోవాలని ఆయనకు సూచించారు. జరిగిన తప్పుకు లాయర్.. చీఫ్ జస్టిస్‌ను క్షమాపణలు కోరారు. కోల్‌కతా జూనియర్ డాక్టర్ హత్యాచార కేసును జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ జేబీ పార్దీవాలాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఇవాళ విచారించింది. వాదనల సందర్భంగా సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడుతూ.. ఆగస్టు 9న ప్రభుత్వ ఆధీనంలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ, ఆసుపత్రిలో జరిగిన హత్యాచార ఘటన అనంతరం నిరసనకారులపై ఓ న్యాయవాది రాళ్లు రువ్వుతున్నట్లు నిరూపించే సాక్ష్యాలు తన దగ్గర ఉన్నాయని ధర్మాసనానికి చెప్పారు. కపిల్ సిబల్ వాదనల సమయంలో మరో న్యాయవాది కౌస్తవ్ భాగ్చి మాట్లాడుతూ.. ఓ సీనియర్ న్యాయవాది కోర్టులో అలాంటి వ్యాఖ్యలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ మాట్లాడుతూ.. కోర్టు బయట జనాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్నారా అని భాగ్చిని ప్రశ్నించారు. గడిచిన రెండు గంటల నుంచి ఆయన్ని



గమనిస్తున్నానన్నారు. గొంతును తగ్గించి మాట్లాడాలని హెచ్చరించారు. ముగ్గురు జడ్జీల ముందు మీరు మాట్లాడుతున్నారని, మీరేమి జనాలను ఉద్దేశించి మాట్లాడటం లేదని సీజే పేర్కొన్నారు. చీఫ్ జస్టిస్ వార్నింగ్‌తో లాయర్ కౌస్తవ్ భాగ్చి క్షమాపణలు చెప్పారు. అదే సమయంలో ఏడెనిమిది మంది న్యాయవాదులు ఒకేసారి వాదనలు వినిపిస్తుండటాన్ని ఆయన తప్పుబట్టారు. ఒకే సమయంలో అంత మంది వాదించడం సరికాదని సూచించారు.

**వారంలోపు నివేదిక ఇవ్వండి..**

వచ్చే మంగళవారం లోపు వైద్యురాలి హత్యాచార ఘటనపై కొత్త రిపోర్టును సమర్పించాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నమూనాలను ధర్మాసనానికి పంపాలని సీబీఐ నిర్ణయించినట్లు సొలిసిటర్ జనరల్ మెహతా తెలిపారు. అత్యాచార ఘటన జరిగిన సమయం, వివరాలతో పాటు సీసీటీవీ ఫుటేజ్ సీబీఐకి ఇచ్చారా లేదా అని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రశ్నించింది. సీబీఐ ఫోరెన్సిక్ నివేదికను అందజేసిన తర్వాత కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. "శాంపిల్స్ ఎవరు సేకరించారు" అనేది ఈ కేసులో ముఖ్యమైన ప్రశ్న అని, అందుకే ఎవరు సేకరించారనే విషయం నిర్ధారణ అయిన తర్వాత వచ్చే తాజా రిపోర్ట్ దాఖలు చేయాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది.

# వైద్యురాలి తండ్రి ఆరోపణలు ఖండించిన సీఎం మమత


**కోల్‌కతా :** ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ట్రైయినీ వైద్యురాలి హత్యాచార ఘటనలో మృతురాలి తల్లిదండ్రులకు పోలీసులు లంచం ఇచ్చేందుకు ప్రయత్నించారంటూ వస్తున్న ఆరోపణలపై పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సోమవారం కోల్‌కతాలో స్పందించారు. ఈ ఆరోపణలను ఆమె ఖండించారు. ఇటువంటి పని తమ ప్రభుత్వం ఎప్పుడు చేయదన్నారు. తమ ప్రభుత్వంపై వెల్లువెత్తిన ఈ ఆరోపణల వెనుక కేంద్ర ప్రభుత్వ కుట్ర దాగి ఉందని ఆరోపించారు. అందులో వామపక్ష పార్టీల ప్రమేయం సైతం ఉందని ఈ సందర్భంగా సీఎం మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ కుమార్తె హత్యాచార ఘటన కేసులో తాము మౌనంగా ఉండేందుకు కోల్‌కతా పోలీసులు తమకు లంచం ఇచ్చేందుకు ప్రయత్నించారంటూ గత వారం మృతురాలి తండ్రి ఆరోపించారు. దీనిపై సీఎం మమతా బెనర్జీపై విధంగా స్పందించారు. చనిపోయిన వైద్యురాలి కుటుంబానికి తాను నగదు ఇవ్వాలని ప్రయత్నించలేదన్నారు. అయినా నగదు ఇవ్వడం ద్వారా ఆ కుటుంబానికి జరిగిన నష్టాన్ని మాత్రం



పూడ్చలేమన్నారు. హత్యాచార ఘటనతో విగత జీవిగా మారిన 32 ఏళ్ల ట్రైయినీ వైద్యురాలు చిరస్థాయిగా నిలిచి ఉండేలా.. ఆమె స్మారకార్థం ఏదైనా చేయాల్సి ఉందని సీఎం మమతా స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం మృతురాలి కుటుంబ వైపునే ఉందని ఈ సందర్భంగా సీఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు. మరోవైపు ఈ వైద్యురాలి హత్యాచార ఘటన అనంతరం రాష్ట్రంలో నిరసనలు వెల్లువెత్తాయని గుర్తు చేశారు ఆ సమయంలో కోల్‌కతా నగర పోలీస్ కమిషనర్ పదవికి రాజీనామా చేసేందుకు ఐపీఎస్ అధికారి వినీత్ గోయెల్ సిద్దపడ్డారన్నారు. కానీ మరికొద్ది రోజుల్లో కోల్‌కతా మహానగరంలో దసరా ఉత్సవాలు జరగనున్నాయని.. ఈ నేపథ్యంలో శాంతి భద్రతలపై అవగాహన ఉన్న వ్యక్తి ఆ పదవి నుంచి వైదొలిగితే ఎలా అని ఆయన్ని ప్రశ్నించానని సీఎం మమతా బెనర్జీ ఈ సందర్భంగా వివరణ ఇచ్చారు. ఈ హత్యాచార ఘటన వెలుగులోకి వచ్చిన నాటి నుంచి పోలీసులు వ్యవహరించిన తీరుపై మృతురాలి తల్లిదండ్రులు తమ ఆక్రోశం వివిధ సందర్భాల్లో వెళ్లగక్కిన సంగతి తెలిసిందే. తమ కుమార్తె మృతదేహాన్ని చూసేందుకు ఆసుపత్రిలో మూడు గంటల పాటు వేచి చూడాల్సి రావడం.. మృతదేహాన్ని తమకు అప్పగించే సమయంలో ఓ సీనియర్ పోలీసు అధికారి నగదు తమకు ఇచ్చారని.. అయితే తాము దానిని తిరస్కరించామని మృతురాలి తండ్రి గత వారం ఆరోపించిన విషయం విధితమే.

# మరో వైరస్‌ను గుర్తించిన చైనా

కరోనా మహమ్మారి ప్రపంచాన్ని ఎంతలా పట్టి పీడించిందో అందరికీ తెలిసిందే. ఈ వైరస్ సృష్టించిన లాక్‌డౌన్‌లు, ఐసోలేషన్లు అన్నీ ముగిసిపోయి ఇప్పుడిప్పుడే ప్రపంచం మునుపటి సాధారణ స్థితికి చేరుకున్న దశలో... చైనాలో మరో కొత్త వైరస్‌ను గుర్తించారు. వెట్‌ల్యాండ్ వైరస్ అనే హానికర వైరస్‌ను శాస్త్రవేత్తలు గుర్తించారు. మెదడు వ్యాధులకు కూడా దారితీస్తోన్న ఈ వైరస్‌ను 2019 జూన్‌లో మొదటిసారి చైనాలోని జిన్‌జౌ ప్రావిన్స్‌లో గుర్తించారు. వైరస్‌కు గురైనట్టు గుర్తించిన తొలి వ్యక్తి వెట్‌ల్యాండ్ అనే పార్క్‌కు వెళ్లాడు. అక్కడే అతడికి వైరస్ సోకింది. అందుకే దీనికి 'వెట్‌ల్యాండ్ వైరస్' అని పేరు పెట్టారని 'ది న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్' పేర్కొంది. 2019లో ఉత్తర చైనాలోని ఇన్నర్ మంగోలియాలో ఉన్న వెస్ట్‌బ్యాంక్ అనే పార్క్‌లో ఓ పేను కాటుకు గురైన వ్యక్తి నిరంతర జ్వరం, పలు శరీర అవయవాలు పనిచేయని లక్షణాలతో హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యాడని జర్నల్ పేర్కొంది. అయితే వైరస్ సీక్వెన్స్‌ను పరిశీలించి 'వెట్‌ల్యాండ్' వైరస్ అని పేరు పెట్టారని



పరిశోధకులు పేర్కొన్నారు. గతంలో ఈ వైరస్‌ను గుర్తు తెలియని ఆర్థోనైరో వైరస్‌గా పేర్కొనే వారని చెప్పారు.

**17 మంది రోగులలో వెట్‌ల్యాండ్ వైరస్ గుర్తింపు..**

వెట్‌ల్యాండ్ వైరస్ లక్షణాలు మొత్తం 17 మందిలో ఉన్నట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు. మొదటి వ్యక్తికి వైరస్ సోకడానికి కారణమైన అదే పార్కును సందర్శించిన వ్యక్తుల్లో ఈ వైరస్‌ను వైద్యులు నిర్ధారించారు. అదే లక్షణాలతో చేరిన వారిలో ఈ వైరస్‌ను గుర్తించారు. దీంతో పెద్ద సంఖ్యలో నమూనాలను స్వీకరించడం మొదలుపెట్టారు. చైనాలోని ఇన్నర్ మంగోలియా, హీలాంగ్జియాంగ్, జిలిన్, లియోనింగ్‌లలో ఈ రోగులను గుర్తించారు. వీరంతా తీవ్రమైన ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నట్టు గుర్తించినట్టు అధ్యయనం పేర్కొంది.

**వైరస్ లక్షణాలు ఇవే..**

వెట్‌ల్యాండ్ వైరస్‌కు గురైన అందరిలోనూ ఒకే విధమైన లక్షణాలు కనిపించడం లేదు. అయితే అందరిలోనూ జ్వరం, తలనొప్పి, మైకం, కీళ్లనొప్పులు, వెన్నునొప్పి వంటి లక్షణాలు సాధారణంగా కనిపిస్తున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నాయి. కొందరికి చర్మంపై చిన్నగా, గుండ్రని ఎరుపు లేదా ఊదా రంగు మచ్చలు ఉంటున్నాయి. లెంఫాడెనోపతీ అనే లక్షణం కూడా కొందరిలో కనిపిస్తోంది. శరీరంలోని ఒక ప్రాంతంలో కణుపులు వాస్తున్నాయి. మెడ లేదా చంక వంటి భాగాల్లో వాపు కనిపిస్తోంది. అంతేకాదు వెట్‌ల్యాండ్ వైరస్ మెదడుపై కూడా ప్రభావం చూపుతోంది.

# ఎంపాక్స్ వ్యాధి వ్యాప్తిపై కేంద్రం అలర్ట్.. స్క్రీనింగ్, టెస్టింగ్‌ల సంఖ్య పెంచాలని ఆదేశం

**ఢిల్లీ :** ప్రపంచవ్యాప్తంగా కోరలు చాస్తున్న ఎంపాక్స్ వ్యాధిపై కేంద్రం సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. అనుమానిత వ్యక్తులందరికీ స్క్రీనింగ్, టెస్టింగ్, కాంటాక్ట్ ట్రేసింగ్ చేయాలని సూచించింది. అనుమానిత, ధ్రువీకరించిన వ్యాధిగ్రస్థులకు చికిత్స చేయడానికి ఐసోలేషన్ కేంద్రాలను సిద్ధం చేయడానికి ఆసుపత్రులను గుర్తించాలని రాష్ట్రాలను కోరింది. అలాగే.. ప్రతిరోజూ ప్రజారోగ్య సంసిద్ధతపై సీనియర్ అధికారులతో సమీక్షించాలని కేంద్రం ఆదేశించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం.. జనవరి 2022, ఆగస్టు 2024 మధ్య 120 దేశాల్లో కేసులు వెలుగు చూశాయి. దాదాపు లక్షకుపైగా కేసులు నమోదుకాగా.. 220 మరణాలు సంభవించాయి.

**రాష్ట్రాలకు కేంద్రం లేఖ..**

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే వ్యాధిని హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించింది. అయితే తాజాగా జారీ చేసిన హెల్త్ అడ్వైజరీ ప్రకారం మన దేశంలో ఇప్పటివరకు ఒక్క మంకీపాక్స్ కేసు కూడా కన్ఫార్మ్ కాలేదు. కానీ అన్ని రాష్ట్రాలు ఈ వైరస్‌పై అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరించింది. ఆరోగ్యమంత్రిత్వ శాఖ సూచనలు పాటించాలని కోరింది. ఎయిర్ పోర్టుల్లో వ్యాధి అనుమానితులను గుర్తించేందుకు స్క్రీనింగ్ వేగవంతం చేసినట్లు కేంద్రం తెలిపింది. వారిని పరీక్షించేందుకు ఐసీఎంఆర్ పరిధిలోని పరిశోధనాశాలల నెట్‌వర్క్‌ను బలోపేతం చేస్తున్నట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ



వివరించింది. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వాలు చర్మ సంబంధిత వ్యాధులకు చికిత్స చేసే క్లినిక్స్‌పై దృష్టిపెట్టాలని సూచించింది. ప్రజల్లో భయాలు పోగొట్టి.. వ్యాధి వ్యాప్తిపై అవగాహన కల్పించాలని కోరింది. అనుమానాస్పదంగా ఉన్న అన్ని కేసులను పరీక్షించి, ధ్రువీకరించిన రోగుల కోసం ఆసుపత్రులలో ఐసోలేషన్ సౌకర్యాలను కల్పించాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సూచించింది.

**మంకీపాక్స్ లక్షణాలు ఏంటి?**

మంకీపాక్స్ ఇన్‌ఫెక్షన్ సాధారణంగా 2-4 వారాల పాటు ఉంటుందని, సపోర్టివ్ మేనేజ్‌మెంట్‌తో రోగులు కోలుకుంటున్నారని ఆరోగ్య మంత్రిత్వ శాఖ సమావేశంలో వెల్లడైంది. అలైంగిక సంపర్కం, గాయపడిన వ్యక్తితో ప్రత్యక్ష సంబంధం లేదా సోకిన వ్యక్తి దుస్తులు లేదా బెడ్‌షీట్‌లను ఉపయోగించడం ఈ వ్యాధి సోకే అవకాశం ఉంటుంది.

జ్వరం
చలిగా అనిపించడం
కండరాల నొప్పి
తలనొప్పి
అలసట

**మంకీపాక్స్ చికిత్స ఎలా ?**


చాలా సందర్భాలలో దానంతటదే తగ్గుతుంది. కానీ కొందరిలో ఇది తీవ్రంగా ఉంటుంది. ఇప్పటి వరకు ఈ వ్యాధికి వ్యాక్సిన్ లేదా సూచించిన మందులు లేవు. రోగికి అతని లక్షణాల ఆధారంగా మాత్రమే చికిత్స చేస్తారు. వైద్యులు యాంటీవైరల్ మందులు ఇవ్వడం ద్వారా రోగి వ్యాధిని నియంత్రిస్తారు.

## ఢిల్లీలో బాణాసంచాపై నిషేధం.. కాలుష్యంతో కేజ్రీవాల్ సర్కారు కీలక నిర్ణయం..!




వాయు కాలుష్యాన్ని ఎదుర్కొనేందుకు ఢిల్లీలోని కేజ్రీవాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. జనవరి ఒకటో తేదీ వరకు బాణాసంచా తయారీ, నిల్వ, అమ్మకం, వినియోగంపై నిషేధం విధించింది. ఈ మేరకు పర్యావరణ మంత్రి గోపాల్‌రాయ్ ఆదేశాలు జారీ చేశారు. గతేడాది సైతం ప్రభుత్వం ఢిల్లీలో బాణాసంచా తయారీ, నిల్వ, అమ్మకం, వినియోగంపై ప్రభుత్వం నిషేధం విధించిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్‌లో పటాకుల అమ్మకం, డెలివరీపై సైతం జనవరి 1, 2025 వరకు నిషేధం అమలులో ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ఢిల్లీ పోలీసులు, డీపీసీసీ, రెవెన్యూ శాఖల సహకారంతో కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామని పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ తెలిపారు. కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం 21 ఫోకస్ పాయింట్ల ఆధారంగా శీతాకాల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు వివరించారు.

## నేను పెట్రోల్, డీజిల్ వాహనాలకు వ్యతిరేకం కాదు



భారత్‌లో గత కొంతకాలంగా ఎలక్ట్రిక్ వాహనాలు, సీఎన్‌జీ వాహనాలపై వాహనదారులు మక్కువ చూపుతున్నారు. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సైతం ఈవీ, సీఎన్‌జీ ఆటోమోటివ్ పరిశ్రమలకు మద్దతుగా నిలుస్తూ వస్తున్నారు. తాజాగా ఆయన పెట్రోల్, డీజిల్ వాహనాలపై వైఖరిని స్పష్టం చేశారు. తాను పెట్రోల్, డీజిల్ వాహనాలకు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. 64వ ఏసీఎంఏ వార్షిక సదస్సులో ఆయన మాట్లాడారు. గ్రీన్ ఎనర్జీ మార్చేందుకు తప్పనిసరి చేయనప్పటికీ.. మార్కెట్ శక్తులు మార్పును నడిపిస్తాయన్నారు. బజాజ్ ఫ్రీడమ్ 125 ఉదహరిస్తూ.. బైక్ సీఎన్‌జీతో నడుస్తుందని.. పెట్రోల్‌తో నడిచే మోడల్స్‌తో పోలిస్తే 40శాతం పొదుపు చేయవచ్చన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలు 60శాతం వరకు ఎక్కువ ఖర్చు కూడుకున్నవని.. ఈ ఖర్చు ప్రయోజనాలు చివరికి వాహన తయారీదారులు తమ స్వచ్ఛమైన ఇంధన వాహనాలను అందించేలా చేస్తాయన్నారు. భారతదేశ వాయు కాలుష్యంలో 40శాతం రవాణారంగం ద్వారానే ఉత్పత్తమవుతోందని.. అయితే, ఆ శాఖకు తాను మంత్రిగా బాధ్యత వహిస్తున్నానని.. అది మంచిదేనా? అంటూ ప్రశ్నించారు. నైతికత, ఆర్థిక వ్యవస్థ, జీవావరణ శాస్త్రం, పర్యావరణం సమాజానికి పునాది అన్నారు. మన జీవావరణాన్ని కాపాడేందుకు.. గాలి, నీటి కాలుష్యం నుంచి రక్షించాలన్నారు. క్లీన్ ఎనర్జీ వాహనాలు వినియోగదారుకలు, పర్యావరణానికి మేలు చేయడంతో పాటు దేశ విస్తృత ప్రయోజనాలకు కూడా ఉపయోగపడుతాయని వివరించారు. ఇతర దేశాలు క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్ కోసం వెతుకుతున్నాయని.. తద్వారా లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గించుకోవడమే కాకుండా ఎగుమతులను పెంచుకోవడానికి కూడా సాంకేతికత, ఆవిష్కరణలు, బయో-ఇంధనాలు వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలను అనుసరించడం ముఖ్యమన్నారు.

## విదేశీ గడ్డపై భారత్‌ను అవమానించేలా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు




నిరుద్యోగంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ ప్రకటన పట్ల పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. నిరుద్యోగ గణాంకాలు ఆయనకు ఎక్కడ నుంచి వచ్చాయో తనకు తెలియదని మంత్రి వ్యాఖ్యానించారు. రామ్మోహన్ నాయుడు సోమవారం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. దేశంలో ఇవాళ ఎన్నో ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. సరైన శిక్షణ ద్వారా యువతకు అవకాశాలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. యువతకు నైపుణ్య శిక్షణ నిరంతర ప్రక్రియని, దీన్ని తాము కొనసాగిస్తామని స్పష్టం చేశారు. విదేశీ గడ్డపై రాహుల్ గాంధీ ఇలా మాట్లాడటం తగదని అన్నారు. గత పదేండ్లలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరిచామని చెప్పారు. ఇతర దేశాలకు వెళ్లిన సందర్భంలో రాహుల్ గాంధీ దేశాన్ని అవమానించేలా మాట్లాడటం సరైంది కాదని మంత్రి దుయ్యబట్టారు. దేశంలో పరిస్థితిని మెరుగుపరిచేందుకు సాయపడేలా రాహుల్ గాంధీ ప్రయత్నించాలని హితవు పలికారు. రాహుల్ వ్యవహారశైలితో అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్ట మసకబారుతుందని రామ్మోహన్ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్‌తో తేలని పొత్తు.. హర్యానా ఎన్నికలకు తొలి జాబితా విడుదల చేసిన ఆప్



హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుపై ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్ పార్టీల మధ్య స్పష్టత రాలేదు. ఈ క్రమంలో పొత్తుపై ఆప్ కీలక ప్రకటన చేస్తూ సోమవారం సాయంత్రంలోగా కాంగ్రెస్ నుంచి ఎలాంటి ప్రతిపాదన రాకుంటే మొత్తం 90 స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధమని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అనూహ్యంగా తొలి జాబితా విడుదల చేసింది. 20 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను ప్రకటించింది. కాగా, ఆమ్ ఆద్మీ పార్టీ వచ్చే నెలలో జరగబోయే హర్యానా ఎన్నికల్లో పొత్తు కోసం కాంగ్రెస్‌తో చర్చలు జరుపుతున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలోని 90 అసెంబ్లీ స్థానాల్లో కనీసం 10 స్థానాల్లో పోటీ చేయాలని ఢిల్లీ పార్టీ భావిస్తోంది. అయితే కాంగ్రెస్ ఏడింటిని మాత్రమే వదులుకోవడానికి సిద్ధంగా ఉంది. దీంతో ఇప్పటివరకూ పొత్తు చర్చలు ఓ కొలిక్కి రాలేదు. కాంగ్రెస్‌తో పొత్తుపై చర్చలు జరుగుతున్న వేళ ఆప్ తొలి జాబితా విడుదల చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా, కాంగ్రెస్‌తో పొత్తుకు సంబంధించి పార్టీ నాయకత్వం నుంచి తమకు ఇప్పటివరకూ ఎలాంటి సందేశం లేదని హర్యానా ఆప్ చీఫ్ సుశీల్ గుప్తా వెల్లడించారు. సోమవారం సాయంత్రానికి మొత్తం 90 అసెంబ్లీ స్థానాల అభ్యర్థులను ప్రకటించేందుకు ఆప్ హరియాణ శాఖ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై కసరత్తు కొలిక్కివచ్చిందని, పార్టీ కేంద్ర నాయకత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన అనంతరం అభ్యర్థుల జాబితా విడుదల చేస్తామని చెప్పారు. ఆప్ సన్నాహాలతో కాంగ్రెస్‌తో పొత్తు విషయంలో చర్చల్లో ఎలాంటి పురోగతి లేదనే సంకేతాలు వెల్లడవుతున్నాయి. వచ్చే నెలలో హర్యానా రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. 90 అసెంబ్లీ స్థానాలకు అక్టోబర్ 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. అక్టోబర్ 8న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

# నేతన్నలకు రుణమాఫీ

-మొదటిపేజీ తరువాయి

ఆలోంచాల్సిన అవసరం లేదు" అని రేవంత్ రెడ్డి అన్నారు.

**నేతన్నలకు రుణమాఫీ ఇస్తున్నాం**

నేతన్నలకు రుణమాఫీ ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రుణమాఫీకి ఇప్పుడే ఆదేశాలు ఇస్తున్నామని అన్నారు. " మీ సమస్యల పరిష్కారానికి మీ అన్నగా ఎప్పుడు ముందు ఉంటా. కొడంగల్ నియోజక వర్గంలోని నేతన్నలతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి. నేతన్న కొండా లక్ష్మణ్ బాపూజీ వారసులు. త్యాగాలు చేస్తే ఎలా వేలాది కోట్ల ఆస్తులు సంపాదించారు. పదవిని తృణప్రాయంగా త్యాగం చేసింది కొండా లక్ష్మణ్ బాపూజీ" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐఐహెచ్‌టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు.

**రైతన్న, నేతన్నలకు అత్యంత ప్రాధాన్యత: మంత్రి తుమ్మల**

రైతన్న, నేతన్నలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. " చేనేత సమస్యలకు సాంకేతికతే ముఖ్య కారణం. చేనేత ఉత్పత్తులు ప్రపంచానికి ఎగుమతులు కావాలి. అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. మన పిల్లలకు మన నైపుణ్యం అందించేందుకు ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేస్తాం. అతి తక్కువ సమయంలో కేవలం 10 రోజుల్లోనే ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేశాం. ప్రస్తుతానికి ఐఐహెచ్‌టీ తరగతులు తెలుగు వర్సిటీలో అందిస్తున్నాం. త్వరలో ఐఐహెచ్‌టీని స్కిల్ వర్శిటీకి తరలింపు. నేతన్నల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి. చిన్న వయస్సులోనే రేవంత్ సీఎం అయ్యారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలని కృషి చేస్తున్నారు" అని అన్నారు.



# కాంగ్రెస్‌లో ప్రోటోకాల్ రగడ

-మొదటిపేజీ తరువాయి

చర్చ మొదలైంది. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం రెండురోజుల క్రితమే కొందరు పోలీసులపై స్పీకర్కు ఫిర్యాదు చేయగా, తాజాగా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కూడా అధికారుల తీరుపై నిరసన స్వరం వినిపించడం హాట్టాపిక్గా మారింది.గత పదేళ్లు బీఆర్ఎస్ లో అవమానాలు భరించలేకనే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చామని.. తీరా ఇక్కడా పద్ధతులు మారడం లేదని మరో ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడం చర్చనీయాంశంగా మారింది. కావాలనే అధికారులు తమని తక్కువ చేసి చూస్తున్నారని కొందరు ఎమ్మెల్యేలు వాపోతున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు కావడంతో చాలామంది బయటకు చెప్పుకోలేక లోలోపల మదనపడుతున్నట్లు గాంధీభవన్లో టాక్ వినిపిస్తుంది. తాము అడిగిన సమాచారం ఇవ్వడం లేదని మంత్రులు సైతం తమ సన్నిహితుల వద్ద గొణుగుతున్నట్లు చెబుతున్నారు. ఇక కార్పొరేషన్ చైర్మన్లు అయితే, పవర్ లేని పదవి తీసుకొని తప్పు చేశామని గొల్లు మంటున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 నెలలు దాటుతున్నా ప్రభుత్వంపై పట్టు సాధించలేదని అధికార పార్టీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. మంత్రులంతా దాదాపు కొత్తవారు కావడంతో అధికారులు ఆడిందే ఆట.. పాడిందే పాట అవుతోందంటున్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్ సైతం గుర్తించినా ఎలా హ్యాండిల్ చేస్తే ఏమవుతుందో అని ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం కొత్తగా ఏర్పాటైనప్పటికీ అధికార యంత్రాంగం అంతా పాతదే కావటం వల్ల కొత్త ప్రభుత్వాన్ని లైట్గా తీసుకుంటున్నారా అన్న చర్చ నడుస్తోంది. అధికార పార్టీ ఎమ్మెల్యేలే ప్రొటోకాల్ పాటించడం లేదని వాపోతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే వేముల వీరేశం తీవ్ర దుమారం రేపగా, తాజాగా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను ఓ పోలీసు అధికారి వేధింపులకు గురిచేస్తున్నారనే సమాచారం కాంగ్రెస్ నేతలను



షాక్కు గురిచేస్తోంది. మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని ఒక పోలీస్ స్టేషన్ సీఐగా తనకు నచ్చిన వారిని ముఖ్యమంత్రి అనుమతితో ఎమ్మెల్యే నియమించుకున్నారట.. ఈ నియామకాన్ని జీర్ణించుకోలేని అక్కడి పోలీస్ కమిషనర్ ఏకంగా ఎమ్మెల్యేనే టార్గెట్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది.కమిషనర్ తనను వేధిస్తున్నట్లు స్వయంగా ఎమ్మెల్యేనే వాపోతుండటంతో అధికారుల తీరు చర్చకు తావిస్తోంది. పోలీస్ కమిషరే కాకుండా మానకొండూరులో ఏ అధికారి కూడా ఎమ్మెల్యేను లెక్క చేయడం లేదనే ప్రచారం జరుగుతోంది. ఇదే విధంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి విషయంలోనూ అధికారులు చిన్నచూపు చూస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.కాంగ్రెస్ ఎమ్మెల్సీలు కూడా ఎమ్మెల్యేల మాదిరిగా అవమానాలు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు. ఏ సమాచారం అడిగినా అధికారులు సరిగా స్పందించడం లేదని ఎమ్మెల్సీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంత్రుల్లో ఎక్కువ మంది కొత్తవారు కావడంతో కొందరు అధికారులు వారిని తప్పుదారి పట్టిస్తున్నట్లు సచివాలయ ఉద్యోగ వర్గాల్లోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేలకే ఇలాంటి అవమానాలు ఎదురవుతుంటే తమ పరిస్థితి మరింత ఘోరంగా ఉందని కార్పొరేషన్ చైర్మన్లు వాపోతున్నారు. ఛార్జ్ తీసుకోగానే తమ తమ కార్పొరేషన్ పరిధిలో గతంలో జరిగిన వాటిపై విచారణ జరిపి వాస్తవాలను బయట పెట్టాలని భావించినా.. తమకి అధికారుల నుంచి ఎలాంటి సహకారం లభించడం లేదని నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. ఇలా మొత్తం కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు అంతా తమను పట్టించుకోవడం లేదని వరుసగా గొంతు విప్పుతుండటంతో ప్రభుత్వ పెద్దలకు ఏం చేయాలో తోచడం లేదటజ కొందరు ఎమ్మెల్యేలు నేరుగా ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్రెడ్డికి అధికారుల తీరును పూసగుచ్చినట్లు వివరించారని సమాచారం. మొత్తానికి ఈ రగడపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# కేసీఆర్ నవగ్రహ యోగం...

**మెదక్ :** రాజకీయ యోగానికి యాగం దగ్గరి దారని చాలా మంది నమ్ముతుంటారు. ఇలాంటి సెంటిమెంట్లను నమ్మేవారిలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముందుంటారు. అందుకే ఎప్పటికప్పుడు యజ్ఞాలు, యాగాలతో తన భక్తి ప్రవత్తులను చాటుకుంటారు కేసీఆర్. అధికారంలో ఉండగా, రకరకాల యాగాలు చేసిన కేసీఆర్? ఇప్పుడు ప్రతిపక్షంలోనూ నవగ్రహాల అనుగ్రహం కోసం మరో యాగం చేస్తున్నారట? ఇందుకోసం తన లక్కీనెంబర్ ఆరో తేదీనే యాగం ప్రారంభించడం మరో విశేషంగా చెబుతున్నారు? తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్కు ఆధ్యాత్మికత కూడా చాలా ఎక్కువ. తరచూ గుడులు, గోపురాలను దర్శించుకునే కేసీఆర్? ఎప్పటికప్పుడు యజ్ఞయాగాదులు చేస్తుంటారు. అధికారంలో ఉండగా, చాలా యాగాలను చేసిన కేసీఆర్ వాటి ఫలితాలను పొందారు.కానీ, ఎందుకనో గత ఎన్నికల్లో ఓటమి తర్వాత ఈ తరహా పూజలకు కాస్త దూరంగా ఉన్న కేసీఆర్? ఇప్పుడు మళ్లీ యాగం చేయడం మొదలుపెట్టారట. తన లక్కీ నెంబర్ 6 అయితే.. సెప్టెంబర్ 6న నవగ్రహ యాగాన్ని మొదలుపెట్టారు కేసీఆర్. తన వ్యవసాయ క్షేత్రంలో కేవలం కుటుంబ సభ్యుల మధ్య ఈ యాగం చేస్తున్నారు కేసీఆర్. దీంతో కేసీఆర్ సెంటిమెంట్ మరోసారి వార్తల్లోకి వచ్చింది.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్ఎస్ పూర్తిగా డైలమాలో పడిపోయింది. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ చరిత్రలోనే లేనట్లు ఒక్కస్థానం గెలుచుకోలేకపోయింది. ఇక వ్యక్తిగతంగా కుమార్తె కవిత అరెస్టు కేసీఆర్ను మరింత కుంగదీసింది. ఇప్పుడు కవిత బెయిల్పై విడుదల కావడం.. ఇకపై ఇలాంటి కష్టాలు ఎదురుకాకూడదనే ఉద్దేశంతో నవగ్రహ యాగం చేయాలని సంకల్పించారట కేసీఆర్. ఈ యాగం తర్వాతే స్థానిక ఎన్నికల్లో క్యాడర్‌ను సమాయత్తం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా పర్యటించాలని నిర్ణయించారట కేసీఆర్. త్వరలో స్థానిక ఎన్నికలు జరగనున్నందున మంచి రోజు చూసుకుని నవగ్రహ యాగం మొదలుపెట్టారు కేసీఆర్.ఉద్యమనేతగా తెలంగాణపై ప్రత్యేక ముద్ర వేసిన కేసీఆర్‌లో దైవభక్తి ఎక్కువ? ఉద్యమ సమయం నుంచే ఆయన ఎన్నో యాగాలు చేసేవారు. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మహాయాగాలను చేసిన కేసీఆర్ వాటి ఫలితాలను అందుకున్నట్లు పలు సందర్భాల్లో చెప్పారు.



2015లో ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో 5 రోజుల పాటు ఆయుత చండీ యాగం నిర్వహించిన కేసీఆర్? 2018 అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాజశ్యామల యాగం చేసి రెండోసారి రాజయోగాన్ని ఒడిసిపట్టుకున్నారు. ఐతే 2023 ఎన్నికలకు ముందు రాజ శ్యామల యాగం మళ్లీ చేసినా, ఆయనకు రాజ యోగం దూరమైంది.ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో మళ్లీ యాగం చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ యాగం పూర్తయిన తర్వాత తెలంగాణ భవన్లో పార్టీ నేతలతో నేతలతో కీలక సమావేశం ఏర్పాటు చేయనున్నారు కేసీఆర్. మరోవైపు కేసీఆర్ చేస్తున్న నవగ్రహ యాగంలో ఎమ్మెల్సీ కవిత కూడా పాలుపంచుకోగా, కుమారుడు కేటీఆర్ విదేశీ పర్యటన ముగించుకుని 7వ తేదీన యాగంలో భాగస్వామి అవుతారని చెబుతున్నారు.మొత్తానికి నవగ్రహాల అనుగ్రహించాలని కోరుతూ కేసీఆర్ చేస్తున్న యాగం ఎంతవరకు ఫలితమిస్తుందో కానీ, ఆయన సెంటిమెంట్ వర్కౌవుట్ కావాలని బీఆర్ఎస్ శ్రేణులు మాత్రం బలంగా కోరుకుంటున్నాయి.

## హైడ్రా పేరుతో ప్రభుత్వం హైడ్రామాలాడుతోంది



హైడ్రాపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మొన్నటి వరకు హైడ్రాను సమర్థించేవారు కూడా ఇప్పుడు వ్యతిరేకించే పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. పొట్టకూటి కోసం షాపులను అద్దెకు తీసుకొని వ్యాపారం చేసుకుంటుంటే... హైడ్రా హఠాత్తుగా వచ్చి నిర్మాణాలను కూల్చి వేస్తోందని ఆరోపించారు. ముందు నోటీసులు ఇస్తే వారే ఖాళీ చేసుకొని వెళ్లిపోయే అవకాశం ఉంటుందన్నారు. కానీ హఠాత్తుగా వెళ్లి కూల్చడమేమిటని మండిపడ్డారు. కరీంనగర్ క్లాక్ టవర్ వద్ద బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అన్ని అనుమతులు తీసుకున్నాకే పేదలు ఇళ్లు నిర్మించుకున్నారని, అలాంటి వారి నిర్మాణాలను కూల్చడమేమిటని మండిపడ్డారు. అనుమతులు ఇచ్చిన వారిని ఏమీ చేయడం లేదని... పెద్దల నిర్మాణాలను ముట్టుకోవడం లేదన్నారు. ఒక్క పెద్దవాడి నిర్మాణం కూల్చి సినిమా చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. మొత్తానికి హైడ్రా పేరు చెప్పి రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఆరు గ్యారెంటీల నుంచి ప్రభుత్వం దృష్టి మళ్లించిందని ఆరోపించారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను దారి మళ్లించేందుకు హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రామాలాడుతోందన్నారు. కొన్ని రోజులుగా హైడ్రా తీరును చూస్తుంటే విశ్వాసం పోతోందన్నారు. సామాన్యులను కూడా ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను మొదట హైడ్రాను సమర్థించానని గుర్తు చేశారు. పెద్దలు అక్రమంగా కట్టుకున్న భవనాలను, విల్లాలను, ఫాంహౌస్ లను కూలిస్తే సమర్థించామని, కానీ పొట్టకూటి కోసం వ్యాపారం చేసుకునే వారి షాపులను, పేదల ఇళ్లను కూలిస్తే ఊరుకునేది లేదన్నారు. అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఎందుకు ఇచ్చారు? ఇప్పుడు ఎందుకు కూలుస్తున్నారు? అని ప్రశ్నించారు.

## పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా అరికెపూడి గాంధీ



**హైదరాబాద్ :** పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, ఎస్టిమేట్స్ కమిటీతో పాటు ప్రజా పద్దుల సంఘానికి చైర్మన్లను నియమించింది ప్రభుత్వం. ఈ మేరకు శాసనసభ కార్యదర్శి వీ నరసింహాచార్యులు ఉత్తర్వులు జారీ చేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా కాంగ్రెస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్‌గా కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, ప్రజా పద్దుల సంఘం చైర్మన్‌గా కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య నియామకం అయ్యారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యేలు ప్రశాంత్ రెడ్డి వేముల, గంగుల కమలాకర్, రావూరి ప్రకాశ్ రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రామ్ రావు పవార్, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీలు జీవన్ రెడ్డి, భాను ప్రసాద్ రావు, ఎల్ రమణ, సత్యవతి రాథోడ్ నియామకం అయ్యారు. ఎస్టిమేట్స్ కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, సుధీర్ రెడ్డి, మాగంటి గోపీనాథ్, విజయ రమణారావు, కోరం కనకయ్య, రామ్‌దాస్ మాలోత్, యశస్విని మామిడాల, రాకేశ్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఎంఎస్ ప్రభాకర్ రావు, సుంకరి రాజు, టీ రవీందర్ రావు, యాదవ రెడ్డి నియామకం అయ్యారు. ప్రజా పద్దుల కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, కేపీ వివేకానంద, వేముల వీరేశం, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మకాన్ సింగ్ రాజ్ ఠాకూర్, సంజీవ రెడ్డి, లక్ష్మీ కాంతా రావు, కౌసర్ మోహినోద్దీన్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శేరి సుభాష్ రెడ్డి, తాతా మధుసూదన్, మీర్జా రియాజుల్ హసన్ నియామకం అయ్యారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలకు షాక్

-మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యేలలో టెన్షన్ పెరిగిపోయింది. అసెంబ్లీ స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? హైకోర్టు ఎలా రియాక్ట్ అవుతుందోనని ఉత్కంఠ నెలకొంది.

ఇదిలాఉంటే.. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. పార్టీ దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి పై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానందగౌడ్ తో పాటు.. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పుతో పాటు పలు రాష్ట్రాల్లోని న్యాయస్థానాల తీర్పులను, ఫిరాయింపు చట్టం నిబంధనలను కోర్టు దృష్టి తీసుకెళ్లారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ధర్మాసనం.. పలు దఫాలుగా వాదనలు విన్నది. అనంతరం తీర్పును సోమవారం ఉదయానికి వాయిదా వేసింది. ఈ కేసులో హైకోర్టు ఏం తీర్పు ఇస్తుందోనని అంతా ఉత్కంఠగా ఎదురు చూశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలంటూ స్పీకర్ కార్యాలయ కార్యదర్శిని ఆదేశించింది న్యాయస్థానం. మరి స్పీకర్ కార్యాలయం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

**పార్టీ మారిన ఎమ్మెల్యేలు వీరే..**

దానం నాగేందర్ – ఖైరతాబాద్, ప్రకాష్ గౌడ్ – రాజేంద్రనగర్ గూడెం మహిపాల్ రెడ్డి – పటాన్ చెరు కాలె యాదయ్య – చేవెళ్ల అరికెపూడి గాంధీ – శేరిలింగంపల్లి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి – గద్వాల్ ఎం సంజయ్ కుమార్ – జగిత్యాల పోచారం శ్రీనివాస్ రెడ్డి – బాన్సువాడ తెల్లం వెంకట్రావు – భద్రాచలం కడియం శ్రీహరి – స్టేషన్ ఘన్‌పూర్

## ప్రతీ హామీ అమలు చేసి తీరతాం



**హైదరాబాద్ :** ప్రతిపక్షాలు ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి విమర్శలు చేస్తున్నాయని టీపీసీసీ చీఫ్ బి.మహేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏడున్నర లక్షల కోట్ల అప్పు పెట్టి తమ చేతిలో రాష్ట్రాన్ని పెట్టి పోయాడు కేసీఆర్ అంటూ విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ హామీలను అమలు చేస్తున్నారని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తుందని స్పష్టం చేశారు. తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. "నాయకులకు.. కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నారు.. ప్రభుత్వం మనదే మరింతగా కష్టపడి పని చేయండి" అంటూ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తామన్నారు. ప్రభుత్వాన్ని.. పార్టీని.. సమన్వయం చేసుకుంటూ ముందు వెళ్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ వెల్లడించారు.

కాగా... సోమవారం ఉదయం కాంగ్రెస్ నేత మైనంపల్లి ఇంటికి టీపీసీసీ చీఫ్ వెళ్లారు. ఖమ్మం వరద బాధితులకు కాంగ్రెస్ సీనియర్ నేత మైనంపల్లి హనుమంతరావు సహాయం చేస్తున్నారు. ఈ సందర్భంగా నిత్యావసర సరుకుల వ్యాన్‌లను టీపీసీసీ చీఫ్ జెండా ఊపి ప్రారంభించారు. వరద బాధితులకు నిత్యావసర సరుకులను మైనంపల్లి పంపిణీ చేయనున్నారు. 50లక్షల రూపాయల విలువ చేసే సరుకులను ఖమ్మంకు పంపించారు. ఈ క్రమంలో మైనంపల్లి నివాసంలో జెండా ఊపి సరుకుల వ్యాన్‌లను మహేష్ కుమార్ ఖమ్మంకు పంపారు. 25 కేజీల బియ్యం బ్యాగ్‌తో పాటు 11 రకాల సరుకులను వెయ్యి కుటుంబాలకు పంపిణీ చేయనన్నారు.

**సంపాదకీయం**

# ఆస్ట్రేలియాలో వెల్లివిరుస్తున్న సోషలిజం!

అక్కడేమీ ప్రభావితం చేసే విధంగా కమ్యూనిస్టు పార్టీ లేదు, పురోగామి ఉద్యమాలూ లేవు. వాటి పట్ల వ్యతిరేకత ఉన్న పాలకవర్గం, మీడియాదే ఆధిపత్యం. కమ్యూనిస్టులు కూడా కొన్ని పత్రికలు, వెబ్‌సైట్లు నడుపుతున్నప్పటికీ వాటి ప్రభావం పరిమితమే. అయినా ఆస్ట్రేలియాలో యువత సోషలిజం పట్ల సానుకూలత చూపుతున్నట్లు తాజా సర్వే వెల్లడించింది. అభివృద్ధి చెందినట్లు చెబుతున్న దేశాలన్నింటా జనం ప్రత్యేకించి యువత పెట్టుబడిదారీ వ్యవస్థ పట్ల విముఖత చూపుతున్నారు. 2024 జూన్ 24న 'యుగవ్' అనే సంస్థ ఆస్ట్రేలియాలో జరిపిన సర్వేలో 18–24 ఏళ్ల మధ్య యువతలో 53 శాతం మంది సోషలిజం పట్ల సానుకూలత చూపగా తటస్థంగా 25 శాతం, పెట్టుబడిదారీ వ్యవస్థకు అనుకూలత వెల్లడించిన వారు 22 శాతం ఉన్నట్లు తేలింది. అదే మొత్తం అన్ని వయసుల వారిలో అలాంటి అభిప్రాయాలు వెల్లడించిన వారు 27–42–31 శాతాల చొప్పున ఉన్నారు. 2019 అక్టోబరులో 'యుగవ్' ప్రశ్నలకు 28 శాతం మంది ఆస్ట్రేలియన్లు తమకు సోషలిజం అంటే ఏమిటో తెలియదని చెప్పగా 13 శాతం మంది ఆ వ్యవస్థ కలుపుగోలుతనంతో ఉంటుందని చెప్పారు. సోషలిజాన్ని నిర్వచించమని అడిగిన ప్రశ్నకు అమెరికా యువత 60 శాతం మంది సరైన సమాధానం చెప్పగా ఆస్ట్రేలియన్లు 30 శాతమే ఉన్నారు. అలాంటి యువత 2024లో 53 శాతం మంది సానుకూలత చూపటాన్ని గమనించాలి. దీని అర్థం వారందరికీ సోషలిజం అంటే పూర్తిగా తెలిసిందని కాదు. సోషలిజం అంటేనే అణచివేత అని భావించిన స్థితి నుంచి బయటపడి "సోషలిజం" తాము జీవిస్తున్న పెట్టుబడిదారీ వ్యవస్థ కంటే మెరుగ్గా ఉంటుందనే అభిప్రాయం ఏర్పరుచుకోవటాన్ని ఇక్కడ గమనించాల్సిన, ఆహ్వానించాల్సిన అంశంగా చూడాలి. వీరి శాతం ఏటేటా పెరుగుతున్నది. 'యుగవ్' 2019 అక్టోబరులో "కమ్యూనిజం బాధితులు" పేరుతో ఏర్పడిన ఒక సంస్థ తరఫున అమెరికా, ఆస్ట్రేలియాల్లో సర్వే చేసింది. యువతలో సోషలిజం అంటే సమ్మతి లేదా ఆదరణ పెరుగుతున్నదని ఆ సర్వేలో తేలినట్లు ప్రకటించింది. ఇదంతా ఎప్పుడు? సోషలిజంలో అణచివేస్తారు, భావ ప్రకటన స్వేచ్ఛ ఉండదు, భవిష్యత్ లేదు, అది విఫలమైంది అని ప్రచారం పెద్ద ఎత్తున జరుపుతున్న తరుణంలోనే అన్నది గమనించాలి. ప్రచ్ఛన్న యుద్ధం పేరుతో కమ్యూనిస్టు వ్యతిరేకతను పెద్ద ఎత్తున రెచ్చగొట్టిన పరిణామాలను చూసిన పాత తరం వారిలో ఉన్న వ్యతిరేక భావం యువతరంలో లేదని ఆ సర్వేలో తేలింది. ఇప్పుడు కమ్యూనిజానికి వ్యతిరేకంగా తక్కువ ప్రచారం జరుగుతోందా? కానే కాదు, ఏ మాత్రం తగ్గలేదు. తాజా సర్వే జరిగిన నేపథ్యాన్ని చూస్తే అనేక దేశాల్లో యువత సోషలిజం గురించి అధ్యయనం చేయటంతో పాటు నయా ఫాసిస్టు, మితవాద శక్తులు తమ సమస్యలకు పరిష్కారం చూపగలవేమో అన్న భ్రమలతో అటువైపు కూడా మొగ్గుతున్నారు. ఫ్రాన్సులో, తాజాగా జర్మనీలోని తూర్పు ప్రాంతంలో జరిగిన ఒక రాష్ట్ర ఎన్నికల్లో పచ్చి మితవాదులు పెద్ద పార్టీగా అవతరించారు. జీవన ఖర్చు పెరగటం, గృహ సంక్షోభం ఆస్ట్రేలియన్ యువతను సోషలిజం గురించి ఆలోచింప చేస్తున్నదని తేలింది. జనాభాలో 18–34 ఏళ్ల వయస్సు వారిలో 41 శాతం మంది సోషలిజాన్ని సమర్థించగా, 35కు పైబడిన వారిలో 21 శాతం మంది ఉన్నారు. అదే వయసులో ఉన్నవారు పెట్టుబడిదారీ విధానాన్ని 34 శాతమే సమర్థించినట్లు విశ్లేషణలో తేలింది. యువత సోషలిజం వైపు ఎందుకు మొగ్గుతున్నారన్న ప్రశ్నకు యుగవ్ డైరెక్టర్ పాల్ స్మిత్ మాట్లాడుతూ యువతరం ఎంతో భిన్నమైన ఆర్థిక పరిస్థితిని చవిచూస్తున్నారని, 2008 ద్రవ్య సంక్షోభం తరువాత శ్రామికశక్తిలో చేరిన యువత అసంతృప్తికి లోనై సోషలిజం వైపు మొగ్గుతున్నట్లు చెప్పాడు. పెద్ద తరాలు మంచివేతనాలతో కూడిన జీవితాలను గడపగా యువతకు అలాంటి హామీ లేదని, విద్య, గృహాలకు ఎక్కువగా చెల్లిస్తున్నారని అన్నాడు. ఒక స్థిరమైన ఉపాధి లేకపోవటం, తాత్కాలిక పనివారిని తీసుకొనే వాతావరణం ఎక్కువగా ఉండటంతో వారసత్వంగా వచ్చినవి ఉంటే తప్ప అద్దె ఇళ్లలో నివసించలేని స్థితి ఏర్పడింది. ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. గాజా వంటి చోట్ల జరుగుతున్న దారుణాలను సామాజిక మాధ్యమాల్లో చూస్తున్నవారు పెట్టుబడిదారీ విధానం యుద్ధాలను ప్రోత్సహించటం ఎందుకని ప్రశ్నలు సంధించటం పెరిగింది. ఆస్ట్రేలియాలో పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుకొనే వారు 64 శాతం మంది సోషలిజాన్ని అభిమానించగా, లేబర్ పార్టీ 31, సంకీర్ణ కూటమి మద్దతుదార్లలో కేవలం 12 శాతమే ఉన్నారు. కార్పొరేట్ల లాభాల కంటే జనం ప్రయోజనాలు, భూగోళాన్ని పరిరక్షించాలని కోరుకొనే వారు పెరుగుతున్నారు. యువతలో ఎందుకీ మార్పు? కమ్యూనిజం విఫలమైందని ప్రచారం జరిగిన చోటే పెట్టుబడిదారీ విఫలమైందని ఆ విధాన గట్టి సమర్థకుడైన థామస్ పికెట్టి వంటి వారు సాధికారికంగా స్పష్టం చేసిన తరువాత యువత ఆలోచించకుండా ఎలా ఉంటుంది? సోషలిస్టు చైనా, వియత్నాం నుంచి దిగుమతి చేసుకున్న వస్తువులనే నిత్యం వాడుతున్నపుడు ఆ వస్తువులను మన దేశంలో ఎందుకు తయారు చేసుకోలేకపోతున్నాం అని ఎక్కడికక్కడ యువత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పేవారు లేరు. 1995–2010 మధ్య జన్మించిన వారిని జడ్ తరం అని పిలుస్తున్నారు. వీరిని సోషలిజం (ఆకర్షిస్తున్నదని) కవ్విస్తున్నదని కొందరు వర్ణించారు. ముఖ్యంగా అమెరికాలో ఈ ధోరణి కనిపిస్తోంది. అనేక మంది మేం సోషలిస్టులం అంటూ గర్వంగా చెప్పుకుంటున్నారు. ఒకవైపు అమెరికాలో కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారం ఇప్పటికీ పెద్ద ఎత్తున కొనసాగుతూనే ఉంది. అయితే అక్కడ దిగజారుతున్న ఆర్థిక పరిస్థితులు యువతను ఆలోచింపచేస్తున్నాయి. కమ్యూనిజం, సోషలిజం గురించి వక్రీకరణలు కొనసాగుతున్నప్పటికీ టీచర్లు బోధిస్తున్న అంశాలలో డెన్మార్క్, నార్వే వంటి చోట్ల స్కాండినేవియన్ సోషలిజం గురించి చెబుతున్న అంశాలు వారిని ఆకర్షిస్తున్నట్లు కొందరు చెబుతున్నారు. అమెరికా కంటే అక్కడి పరిస్థితి మెరుగ్గా ఉన్నందున అలాంటి సోషలిజాన్ని ఎందుకు అమలు చేయకూడదనే ప్రశ్నకు సరైన సమాధానం వారికి దొరకటం లేదు. అయితే ఆ దేశాల్లో ఉన్న జనాభా మొత్తం కూడా అమెరికాలో ఒక రాష్ట్రంలో ఉన్నవారికి సమానమని. 30 కోట్ల మందికి సోషలిజాన్ని అమలు చేయటం, దీర్ఘకాలం కొనసాగించటం సాధ్యం కాదని మాత్రమే చెప్పటం వారికి సంతృప్తిని కలిగించటం లేదు. ఆయా దేశాల జిడిపితో పోలిస్తే అమెరికా జిడిపి ఎక్కువగా ఉన్నపుడు ఎందుకు సాధ్యం కాదు? మొత్తం మీద చెప్పాలంటే సోషలిజం గురించి ఆసక్తి కనపరుస్తున్న యువతను దారి మళ్లించేందుకు అక్కడి కమ్యూనిస్టు వ్యతిరేకులు నానా పాట్లు పడుతున్నారు. వారి జీవితానుభవం నుంచే అలాంటి ఆసక్తి కలుగుతున్నదని సామాజిక మాధ్యమం, మీడియా తప్పుదారి పట్టిస్తున్నదని, వ్యక్తిగత స్వార్థం యువతలో పెరిగిందని, దేశం ఏమైనా ఫర్వాలేదన్నట్లుగా తయారవుతున్నారని పెడబొబ్బలు పెడుతున్నారు. దీనికి తమను తామే నిందించుకోవాలంటున్నారు. అందరికీ ఆరోగ్య రక్షణ కావాలన్న డిమాండ్‌కు యువత మద్దతు ఇవ్వటానికి మేథావుల సైద్ధాంతిక బోధన కారణం కాదని, పెరుగుతున్న ఖర్చు, బీమా సౌకర్యం లేకపోవటమే అంటున్నారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేనట్లుగానే వాస్తవాలు, జీవిత అనుభవాల నుంచి పక్కదారి పట్టించాలంటే కుదరదు. అనేక దేశాల్లో ఇప్పుడు సోషలిజాన్ని యువత కోరుకోవటానికి పెట్టుబడిదారీ వ్యవస్థలలో వారి కలలు కల్లలు కావటమే కారణం. కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారంతో జనాల బుర్రలు నిండటం తప్ప కడుపు నిండదని తేలిపోయింది.

# తొలి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత

తెలుగువారికి తొలి జ్ఞానపీఠాన్ని అందించిన బహుముఖ ప్రజ్ఞులు కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ. విశ్వనాథ వారి ఏ రచన అయినా సరే భారతీయ ఆత్మను, జీవుని వేదనను ప్రతిబింబించేదే. ప్రతీ అక్షరంలోను అసాధారణ ఊహాశక్తిని, అద్భుత రచనాశైలిని నింపి పాఠకుల హృదయాలలోకి పరుగులెత్తించ గలిగిన శక్తి ఆయన సొంతం. తెలుగు సాహిత్య ప్రక్రియల్లో విశ్వనాథ వారు స్పృశించని ప్రక్రియ లేదు. తన రచనల ద్వారా కులాతీత, మతాతీత విధానాలను ఎండగట్టారు. ఆధునిక తెలుగు రచయితల్లో ఆయన పేరు లేకుండా తెలుగు సాహిత్య చరిత్ర గురించి వివరించడం అసాధ్యం. విశ్వనాథ 1895, సెప్టెంబరు 10న కృష్ణా జిల్లా నందమూరు గ్రామంలో జన్మించాడు. తండ్రి శోభనాద్రి, తల్లి పార్వతమ్మ. ఈయన భార్య వరలక్ష్మమ్మ. విద్యాభ్యాసము నందమూరు, ఇందుపల్లి, మరియు పెదపాడు గ్రామాల్లోను, పై చదువులు బందరు పట్టణంలోను సాగాయి. బందరు హైస్కూలులో తిరుపతి వేంకట కవులలో ఒకరైన చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రి తెలుగు ఉపాధ్యాయునిగా లభించడం ఆయన అదృష్టం. బి.ఎ. తరువాత విశ్వనాథ బందరు హైస్కూలులోనే ఉపాధ్యాయునిగా చేరాడు. ఉద్యోగం చేస్తూనే మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి ఎమ్.ఎ. పట్టా సాధించాడు. తరువాతి కాలంలో ఈయన వివిధ కళాశాలల్లో అధ్యాపక పదవులు నిర్వహించాడు. బందరు నేషనల్ కాలేజి (1928), గుంటూరు ఆంధ్రా క్రిస్టియన్ కాలేజి (ఏసీ కాలేజీ) (1938 వరకు), విజయవాడ లో ఎస్.ఆర్.ఆర్.%ు?% సి.వి.ఆర్. కాలేజి (1938–1959), కరీంనగర్ ప్రభుత్వ ఆర్ట్స్ %ు% సైన్స్ కాలేజి (1959) మొదలైన కళాశాలల్లో ఆయన పని చేసాడు. 1957 లో విశ్వనాథ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఉపాధ్యక్షుడుగానూ, 1958లో విధానమండలికి నామినేటెడ్ సభ్యుడుగానూ పని చేశాడు. మహాత్మా గాంధీ నడుపుతున్న సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొనడం కోసం ఉద్యోగాన్ని వదులు కున్నాడు. 1916 లో "విశ్వేశ్వర శతకము" తో విశ్వనాథ రచనా ప్రస్థానము ప్రారంభ మైనది. అప్పటి జాతీయోద్యమ ప్రభావంతో ఆ సమయంలోనే "ఆంధ్ర పౌరుషము" రచించాడు. 1920 నాటికే తెలుగులో ప్రసిద్ధ కవిగా గుర్తింపు తెచ్చు కొన్నాడు. 1961 లో కరీంనగర్ ప్రభుత్వ కళాశాలలో ప్రాచార్యునిగా పదవీ విరమణ చేసిన తరువాత పూర్తి స్థాయిలో తన సమయాన్ని సాహితీ వ్యాసాంగానికే కేటాయించాడు. తరువాత విశ్వనాథ రచనా పరంపర పుంఖానుపుంఖాలుగా కొనసాగింది. 25 పైచిలుకు కావ్యాలు, 6 శతకాలు, 13 గేయ కావ్యాలు, 15 నాటకాలు, 88 నవలలు, 10 సంస్కృత నాటకాలు, 10 విమర్శన గ్రంథాలు, మరెన్నో వ్యాసాలు, ఉపన్యాసాలు... తెలుగుభాషకు విశ్వనాథ ఎనలేని సేవలు అందించాడు. ఆయన రచనలను కొన్ని ఇతర భాషలలోకి అనువదించారు. రేడియో కోసం నాటకాలు, ప్రసంగాలు రూపొందించాడు. విశ్వనాథ రచనల్లో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సినవి... ఆంధ్ర పౌరుషము, రామాయణ కల్పవృక్షము, వేయిపడగలు, కిన్నెరసాని పాటలు,



పురాణవైర గ్రంథమాల, కాశ్మీర చారిత్రిక నవలలు, విశ్వనాథ మధ్యాక్కఱలు, నన్నయ ప్రసన్నకథాకలితార్థయుక్తి వంటివి. తెలుగు తనమన్నా, తెలుగు భాష అన్నా విశ్వనాథకు ప్రత్యేక అభిమానం. ఆంధ్ర పౌరుషం, ఆంధ్రప్రశస్తి ఆయన మొదటి రచనల లోనివి. విశ్వనాథ రచనలలో ఆయన పాండిత్యమే కాక, రచనాశిల్పం, పాత్ర చిత్రణ, చారిత్రక అవగాహన, వ్యక్తిత్వం అద్భుతంగా కనిపిస్తుంటాయి. తన రచనలలో శ్రీమద్రామాయణ కల్పవృక్షం (జ్ఞానపీఠ అవార్డు లభించినది) తనకు వ్యక్తిగతంగా ఎంతో తృప్తినిచ్చిందని అంటుండే వాడు. ఎందరో కవులు వ్రాసినా మళ్ళీ ఎందుకు వ్రాయాలంటే రోజూ తింటున్నామని అన్నం తినడం మానివేయడం లేదుగదా అన్నాడు. వేయిపడగలు నవలను మాజీ ప్రధాన మంత్రి పి.వి.నరసింహారావు "సహస్రఫణ్" పేరుతో హిందీ లోకి అనువదించాడు. భారతీయ సంస్కృతి, ఆచారం, విశేషాలు, మధ్య తరగతి జీవన విధానాలు ఈ నవలలో విశేషంగా చూప బడ్డాయి. తమిళనాడులోని మదురై ప్రాంతం నేపథ్యంలో వచ్చిన నవల "ఏకవీర"ను పుట్టపర్తి నారాయణాచార్యులు మళయాళంలోనికి, అంబటిపూటి హనుమయ్య తమిళంలోనికి అనువదించారు. ఏకవీర సినిమా కూడా వచ్చింది. ఆ సినిమాకు సి.నారాయణరెడ్డి మాటలు, పాటలు సమకూర్చాడు. విశ్వనాథ వ్యక్తిత్వం ప్రాచీన విధానాలకు, ఆచారాలకు కట్టుబడ్డది. భారతీయత మీద, తెలుగుదనం మీద అభిమానం కలిగింది. తన అభిప్రాయాలను, ఇష్టాయిష్టాలను నిక్కచ్చిగా తెలిపేవాడు. ఈ కారణంగా విశ్వనాథను వ్యతిరేకించిన వారు చాలామంది ఉన్నారు. ఛాందసుడు అనీ, "గతకాలమె మేలు వచ్చుకాలము కంటెన్" అనేవాడు అనీ (శ్రీశ్రీ విమర్శ) విమర్శించాడు. విశ్వనాథకు పాశ్చాత్య సాహిత్యం అంటే పడదని అనుకొంటారు. కాని ఆయన పాశ్చాత్య సాహిత్యం పట్ల గౌరవం కలిగి ఉండేవాడు. షేక్స్పియర్, మిల్టన్, షెల్లీ వంటి కవుల రచనలను ఆసాంతం పరిశీలించాడు. 1964లో ఆంధ్ర విశ్వ కళాపరిషత్ "కళాప్రపూర్ణ" తో సన్మానించింది. 1942లో గుడివాడ లో "గజారోహణం" సన్మానం జరిగింది. 1956 లో షష్టి పూర్తి వేడుకలు కూడా గుడివాడలో ఘనంగా జరిగాయి. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం డి.లిట్ పట్టాతో సన్మానించింది. 1962 లో "విశ్వనాథ మధ్యాక్కఱలు" రచనకు కేంద్రసాహిత్య అకాడెమీ వారి బహుమతి లభించింది. 1970 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "ఆస్థాన కవి"గా గౌరవించింది. 1970 లో భారత ప్రభుత్వము "పద్మభూషణ పురస్కారం"తో గౌరవించింది. జ్ఞానపీఠ అవార్డు పొందిన తొలి రచయిత. కొన్ని రచనలను రేడియో నాటికలుగా మలిచారు. ఆయన రచనలను ఇతర భాషల్లో కూడా అనువదించారు. విశ్వనాథ చేపట్టని ప్రక్రియ కాని, ప్రయోగం కానీ లేదు. నవల, కథ , నాటిక, పాట, ఏదైనా తగిన పరిష్కారాన్ని అందించే విధంగా ఉండటం స్పష్టంగా కనిపిస్తుంది. ఆయన పద్య రచన అపూర్వం. సంస్కృత నాటకాల్లో గుప్త పాశుపతం, అమృత శర్మిష్ఠ తెలుగు నాటకాల్లో కనకరాజు, అనార్కలి ప్రసిద్ధమైనవి. ఆయన కొన్ని పత్రికలకు సంపాదకులుగా కూడా పని చేశాడు. కొంతకాలం ఆయన ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమికి ఉపాధ్యక్షుడుగా ఉన్నాడు. విశ్వనాథ రచనల్లో ప్రత్యేకంగా ఆంధ్రపౌరుషము, రామాయణ కల్పవృక్షము, వేయిపడగలు, కిన్నెరసాని పాటలు, పురాణవైర గ్రంథమాల, కాశ్మీర చారిత్రిక నవలలు, విశ్వనాథ మధ్యాక్కఱలు, నన్నయ ప్రసన్నకథాకలితార్థయుక్తి వంటివి. తెలుగు తనమన్నా, తెలుగు భాష అన్నా విశ్వనాథకు ప్రత్యేక అభిమానం. ఆంధ్ర పౌరుషం, ఆంధ్రప్రశస్తి ఆయన మొదటి రచనల లోనివి. విశ్వనాథ రచనలలో అతని పాండిత్యమే కాక, రచనాశిల్పం, పాత్ర చిత్రణ, చారిత్రక అవగాహన అద్భుతంగా కనిపిస్తుంటాయి. ఆయన చేసిన "రామాయణ కల్పవృక్షము" అనే పుస్తక రచనకు గాను జ్ఞాన పీఠ అవార్డు అందు కున్నారు. కోల్‌కతా, ముంబయి ఢిల్లీ, మద్రాసు, బెంగుళూరు వంటి పట్టణాల్లో ఆయన పొందిన సత్కారాలు అపూర్వమైనవి. 1964లోఆంధ్ర విశ్వ కళా పరిషత్ విశ్వనాథను "కళా ప్రపూర్ణ" బిరుదుతో సత్కరించారు. భారత ప్రభుత్వం "పద్మభూషణ్" బిరుదుతో గౌరవించింది. ఇతర ప్రభావాలు, ప్రలోభాలు లేని విశ్వనాథ స్వాతంత్ర్య రచనా శైలిని స్పృశిస్తూ గురువు చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి తన శిష్యుని గురించి ఇలా అన్నాడు..."నా మార్గమ్మును కాదు, వీని దరయన్ నా తాత ముత్తాతలందే మార్గమ్మును కాదుబీ మార్గమది యింకేదో యనంగా వలెన్ సామాన్యుండన రాదు వీని కవితా సమ్రాట్ వవుత మా హేతువై,యీ మచ్ఛిష్యుని దా వరించినది, నేనెంతే ముదంబందెదన్". కవిగా పండితునిగా, నవలా రచయితగా, నాటక కర్తగా, విమర్శకుడుగా, గాయకుడిగా రాణించిన విశ్వనాథ 1976 అక్టోబరు 18న తనువు చాలించారు. ఆ అద్భుత ప్రతిభాశాలి నడిచిన సాహితీసేవా మార్గంలో నేటి యువత చిత్తశుద్ధితో అడుగులు వేయాలని ఆశిద్దాం. సూర్యుని కాంతి, చంద్రుని వెన్నెల, కృష్ణమ్మ పరవళ్ళు, గోదారి చల్లదనం ఉన్నంతవరకు తెలుగు సాహిత్య అభిమానుల గుండెల్లో విశ్వనాథ మరియు ఆయన రచనలు చిరస్మరణీయం.

# ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత

హిందూ ధర్మ శాస్త్రాలు ఆత్మ హత్యను మహాపాతకంగా వర్ణిస్తాయి. ఓ కష్టం, ఓ నష్టం, ఆవేదన, ఆవేశం, ఆక్రోశం.. ఏదో ఒక కారణం. అనిశ్చితి, అభద్రత...ఏదోఒక ఆందోళన ఒత్తిడిని పెంచితే చటుక్కున ఒక్క క్షణంలో విలువైన ప్రాణాలను పణంగా పెట్టేస్తున్న అవివేకి మనిషే. వివేచన, విచక్షణ శక్తి ఉన్న ఏకైక జీవి మనిషి. అయినా బలవంతంగా నిండు ప్రాణాన్ని తనకు తానుగా బలిపెట్టు కుంటున్నదీ మానవుడే. ప్రేమ అనుబంధాల వైఫల్యం, ఆత్మీయులను కోల్పోవడం, కుటుంబ కలహాలు, అవాంఛిత గర్భం, వరకట్న వేధింపులు, నయంకాని జబ్బులు, అనారోగ్యం, తీర్చలేని అప్పులు, ఆస్తి నష్టం, పెరుగుతున్న ఆర్థిక సంక్షోభం, ఉన్నవారికి లేనివారికి మధ్య పెరుగుతున్న అంతరాలు, ఆర్థిక ఇబ్బందులు,రాజకీయ అస్థిరత, మతపరమైన విద్వేషాలు, సైద్ధాంతిక కారణాలు, హీరోలపై మితిమీరిన అభిమానం, ఉద్యోగాన్ని, గౌరవాన్ని, సామాజిక హోదాను కోల్పోవడం, నిరుద్యోగం, అనువంశిక, జన్య లోపాలు కుటుంబంలో ఎవరి అండదండలు లేకపోవడం, వారిని సరిగ్గా పట్టించు కోలేక పోవడం, మోస పోవడం, మతి స్తిమితం సరిగ్గా లేకపోవటం, మద్యానికి బానిస కావడం, భార్య భర్తల మధ్య గొడవలు, ఒకరినొకరు అర్థం చేసుకోక పోవడం, ఉద్యోగం తొలి ప్రయత్నంలోనే రాలేదని, ప్రేమలో విఫల మయ్యామని, పరీక్షల్లో తప్పామని, అనుకున్న ర్యాంకు రాలేదని, వ్యాపారంలో నష్ట పోయామని , తనను దూషించారని, ఇతరులకు వచ్చిన ఉద్యోగోన్నతి తనకు రాలేదని, చేయని తప్పునకు తనపై ఆపద మోపారని, సాగు చేసిన పంటలో తనకు నష్టం వచ్చిందని... ఇలా చిన్న చిన్న కారణాలతోనే ఆత్మ హత్యలకు పాల్పడుతున్న ఘటనలు మనం నిత్యం చూస్తూనే ఉన్నాం. మహిళల కన్నా పురుషులే ఎక్కువగా ఆత్మహత్యలకు పాల్పడు తున్నారని ముఖ్యంగా వివాహితుల్లో భార్యల కన్నా భర్తలే రెట్టింపు సంఖ్యలో బలవన్మరణాలకు సిద్ధ పడుతున్నారని తేలింది. వీరిలో నడివయసు వారే (30–44 ఏళ్లు) ఎక్కువ. పురుగు మందును తాగడం (37 శాతం), ఉరి వేసుకోవడం (26 శాతం), ఒంటికి నిప్పంటించుకోవడం (11 శాతం), నీళ్లలో మునిగిపోవడం (9 శాతం), తుపాకీతో కాల్చుకోవడం (1 శాతం) ఎత్తైన చోట్లనుండి దూకటం ద్వారా బలవన్మరణాలు అధికం అవుతున్నాయి. కాలంతో పాటు మారుతున్న జీవనశైలి ప్రభావాన్నీ కాదనలేం. పూర్వం ప్రేమ, ఆప్యాయత, అనురాగం అనే బంధాలు మనుషుల మధ్య ఎక్కువగా ఉండేవి. కానీ ప్రస్తుత ఒత్తిడి జీవితాల్లో అనేక మంది వాటికి దూర మవుతున్నారు. ఎక్కడ చూసినా చిన్న చిన్న కుటుంబాలే దర్శన మిస్తున్నాయి. హిందూ శాస్త్రాల దృష్టిలో ఆత్మహత్య మహా పాతకం. ఒకడు ఇనుప కమ్మీతో ఆత్మహత్య చేసుకుంటే అదే ఇనుప కమ్మీతో నరకాగ్నిలో శిక్షించ బడతాడని చెపుతారు. ఒక వ్యక్తి గాయపడి, బాధ భరించలేక ఆత్మహత్య చేసుకుంటే... "నా దాసుడు



తొందరపడి తనను తాను చంపు కున్నాడు, ఇతనికి పరలోక ప్రవేశం ఉండదు" అంటాడు అల్లాహ్ (బుఖారీ 2:445). "ఊపిరాడకుండా చేసుకొని చనిపోయిన వాడు నరకంలో కూడా ఊపిరాడని శిక్షలోనే ఉంటాడు. కత్తితో పొడుచుకొని చనిపోయిన వాడు నరకాగ్నిలో సదా తనను తాను పొడుచు కుంటూనే ఉంటాడు. (బుఖారీ 2:446). ఒకడు ఏ వస్తువుతో ఆత్మహత్య చేసుకుంటాడో పునరుత్థాన దినాన అదే వస్తువుతో హింసించ బడతాడు. (బుఖారీ 8:73). క్రైస్తవం దృష్టిలో ఆత్మహత్య తప్పు. పౌలు ఈ లోకంనుంచి వెళ్ళిపోవలను కుంటాడు (ఫిలిప్పీ1:20). అంత్య దినాల్లో ప్రజలు చనిపోవాలని కోరుకుంటారు గాని వాళ్లకు చావు దొరకదు. మరణం వాళ్ళ దగ్గర నుండి పారిపోతుంది. (ప్రకటన 9:10). ఎక్కువ మంది క్షణికావేశంలోనే ఆత్మహత్యలు చేసుకుంటారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గణాంకాల ప్రకారం, ఏటా 8 లక్షల మంది ఆత్మ హత్యలు చేసు కుంటున్నారు. 15 నుంచి 29 ఏళ్ల మధ్య వయస్సు వారి మరణాలకు రోడ్డు ప్రమాదాల తర్వాత రెండో ప్రధాన కారణం ఆత్మహత్యలే. భారత దేశంలో గంటకు 14 ఆత్మహత్యలు జరుగుతున్నట్లు నేషనల్ క్రైమ్స్ రికార్డ్స్ బ్యూరో వెల్లడించింది. అన్ని వయసుల వారూ ఆత్మ హత్యలు చేసుకుంటున్నా, ప్రపంచ వ్యాప్తంగా పురుషుల్లో ఆత్మ హత్యల రేటు ఎక్కువగా ఉంది. ఆత్మహత్యలకు, మానసిక రుగ్మతలకు మధ్య సంబంధం ఎక్కువగా ఉంది. గ్రామీణ ప్రజల్లో ఆత్మహత్యల రేటు ఎక్కువగా ఉంటోంది. ఘర్షణలు, విపత్తులు, హింస, ఒంటరి తనం లాంటివి ఆత్మ హత్యలకు ప్రేరేపిస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. ముఖ్యంగా జీవితం పట్ల నిరాశ, విరక్తి, మద్యపానం లాంటివి బలవన్మరణాలకు ఎక్కువగా దారి తీస్తున్నాయి. 2011లో జరిపిన అధ్యయనం ప్రకారం ఏటా ఒక మిలియన్ మంది బల వంతపు మరణాలకు పాల్పడు తున్నారు. 2020 నాటికి ఈ సంఖ్య 1.50 మిలియన్లకు చేరుకుంటుందని అంచనా వేశారు. ప్రతి 40 సెకన్లకు ఒకరు ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు దాపురించడంపై ఆందోళన వెలి బుచ్చింది. 2016 గణాంకాల ప్రకారం, పురుషుల్లో ఆత్మహత్య రేటు లక్ష మందికి 13.5 కాగా, మహిళల్లో లక్షకు 7.7గా ఉంది. ఒక వ్యక్తి బలన్మరణానికి పాల్పడితే, దానివల్ల 135 మంది దాకా ప్రభావితం అవుతారని, గతేడాది అమెరికాలో జరిగిన ఒక అధ్యయనంలో తేలింది. ఆత్మ హత్యలు, బాధితుల కుటుంబ సభ్యులతో పాటు, వారి సన్నిహితులపై మానసికంగా తీవ్ర ప్రభావం చూపుతాయని కెంటకీ విశ్వ విద్యాలయానికి చెందిన డాక్టర్ జూలీ సెరెల్ పేర్కొన్నారు. సార్క్‌దేశాలైన భారత్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, భూటాన్, మాల్దీవుల్లో ప్రతీ లక్ష మందిలో 8 నుండి 50 మంది దాకా ఆత్మ హత్యలకు పాల్పడు తున్నారని తేలింది. ప్రపంచ వ్యాప్తంగా భారతదేశం 45వ స్థానంలో ఉండగా, శ్రీలంక 12వ స్థానంలో ఉంది. 2003లో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవ మొదటి కార్యక్రమంలో, ప్రపంచ ఆరోగ్య సంస్థ 1999లో ప్రపంచ ఆత్మ హత్యల నివారణకు చూపిన చొరవ దాని అమలు కొరకు చేసిన ప్రణాళికలకు సంబంధించి ప్రస్తావించ బడింది. 2011లో ఒక అంచనా ప్రకారం ఈ సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ 40 దేశాలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాయి. సెప్టెంబర్ 10న ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని దాదాపు 40 దేశాలు అధికారికంగా చేపడు తున్నాయి. ఆత్మ హత్యల నివారణ కోసం అంతర్జాతీయ అసోసియేషన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ మానసిక ఆరోగ్య సమాఖ్యలతో కలిసి ప్రపంచ ఆత్మ హత్యల నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఆత్మహత్య అనేకంటే ఇచ్ఛా మరణం అనటమే సరైనది. అది బలవన్మరణం కాదు. ఇచ్ఛా మరణం పొందిన వారిలో... భీష్మాచార్యుడు అంపశయ్యపై తనువు చాలించాడు. స్వామి వివేకానంద కపాల మోక్షం పొందారు. పోతులూరి వీర బ్రహ్మం సజీవ సమాధి అయ్యారు. కానూ సన్యాల్ ఉరి వేసుకుని చని పోయారు. ఐ.పి.సి.309 సెక్షన్ ప్రకారం ఆత్మహత్యా ప్రయత్నం చేసి బ్రతికిన వారిపై కేసులు పెడతారు. ఇప్పుడు ఆ సెక్షన్ రద్దుకోసం భారత లా కమిషన్ సిఫారసు చేసింది.

తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
మంగళవారం 10 సెప్టెంబర్ 2024

## రమావత్ తౌర్య నాయక్ మృతి బాధాకరం

-నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ సెప్టెంబర్ 9 శాసనసభ న్యూస్ ప్రతినిధి -:** డిండి మండలం పొల్య నాయక్ తండాకు చెందిన రమావత్ తౌర్య నాయక్ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం రోడ్డు ప్రమాదంలో మరణించిన తౌర్య నాయక్ కుటుంబ సభ్యులకు దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తౌర్య మృతి పార్టీకి లోటు అని ఆయన అన్నారు.తౌర్య నాయక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.తౌర్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట డిండి మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, బలవద్దీ రాజ్,రమావత్ మోహన్ కృష్ణ,బొడ్డుపల్లి కృష్ణ,రేపాని ఇద్దయ్య, జనీబాబా, బాబా,చంద్రమౌళి, పొట్ట మధు,పాత్లవత్ లక్ష్మణ్,గండూరి లక్ష్మణ్,తదితరులు ఉన్నారు.

## జుబేరు మృత దేహానికి నివాళులర్పించిన నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ సెప్టెంబర్ 9 శాసనసభ న్యూస్ ప్రతినిధి -:** దేవరకొండ పట్టణానికి చెందిన జుబేరు మృత దేహానికి నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నివాళులర్పించారు.సోమవారం అక్కంపల్లి కాలువలో పడి ప్రమాదశత్తు మరణించిన జుబేరు కుటుంబ సభ్యులకు దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జుబేరు ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు.ఆయన వెంట డిండి మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, బలవద్దీ రాజ్,రమావత్ మోహన్ కృష్ణ,బొడ్డుపల్లి కృష్ణ,రేపాని ఇద్దయ్య, జనీబాబా,బాబా,చంద్రమౌళి, పొట్ట మధు,గండూరి లక్ష్మణ్,తదితరులు ఉన్నారు.

## మైనోద్దిన్ ని పరామర్శించిన నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ సెప్టెంబర్ 9 శాసనసభ న్యూస్ ప్రతినిధి -:** డిండి మండలం కందుకూరు గ్రామానికి చెందిన రైతు సంఘము జిల్లా అధ్యక్షుడు %వీణ%.మైనోద్దిన్ తల్లీ రబియాబీ ఇటీవల మృతి చెందడం జరిగింది.సోమవారం కందుకూరు గ్రామంలో మైనోద్దిన్ ని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు, డిండి పట్టణ అధ్యక్షులు గెలమోని శ్రీనివాస్,నాయకులు బొడ్డుపల్లి జయంత్,సూరి,తదితరులు ఉన్నారు.

## చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 10 శాసనసభ న్యూస్ ప్రతినిధి** చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉప్పరిగూడ గ్రామ పరిధిలో చోటుచేసుకుంది. ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం 11:30 నిమిషాలకు ఏబిసి వెంచర్ ఉప్పరిగూడలో ఓవ్యక్తి ఉరివేసుకున్నట్లుగా పోలీస్ స్టేషన్ కు సమాచారం అందగా సిఐ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి విచారించగా మృతుని పేరు బత్తుల నరేష్ తండ్రి కిష్టయ్య వయస్సు 33. వృత్తి ప్రైవేట్ ఉద్యోగి జియో నెట్వర్కింగ్ లో పనిచేస్తున్నాడు. నరేష్ సొంత గ్రామం ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామం ఏవిసి వెంచర్, ఉప్పర్ గూడ లో మామిడి చెట్టుకి తాడుతో ఉరి వేసుకున్నాడు. మృతుని భార్య మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఆత్మహత్యకు సంబంధించిన వివరాలు వెల్లడి కాలేదని ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు.

## అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఆదిభట్ల మున్సిపాలిటీ

శివారెడ్డి కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మర్రి నిరంజన్ రెడ్డి.



**ఆదిభట్ల, సెప్టెంబర్ 10 శాసనసభ న్యూస్ ప్రతినిధి** ఆదిభట్ల మున్సిపాలిటీలో అభివృద్దే ధ్యేయంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మెన్ మరి నిరంజన్ రెడ్డి. ఇబ్రహీంపట్నం నియోజక వర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగళ్ పల్లి, పటేల్ గూడా 12వ వార్డు (శివారెడ్డి కాలనీలో) 5 లక్షల రూపాయల మున్సిపాలిటీ నిధులతో యంజాల యాదగిరి ఇంటి నుండి ధన్ రాజ్ ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. దశలవారీగా ఆదిభట్ల మున్సిపాలిటీ అభివృద్ధి కోసం సాయ శక్తులా కృషి చేస్తున్నానని మర్రి తెలిపారు, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కామండ్ల యాదగిరి, స్థానిక 12వ వార్డు కౌన్సిలర్ నారని మౌనిక సుధాకర్ గౌడ్, గ్రామ పెద్దలు, కాలనీవాసులు సాయి, శ్రీరామ్, శ్రీనివాస్, రవి, ధన్ రాజు,నారాయణ, శివం, భాషమ్మ, శ్రీశైలం, నరసింహ్మ, సత్తయ్య, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో గణేశుడి నవరాత్రులు జరుపుకోవాలి

**ఇబ్రహీంపట్నం ఏసిపి కెపీవి రాజు**



**యాచారం, సెప్టెంబర్ 9 శాసనసభ న్యూస్ ప్రతినిధి** శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో గణేశుడి నవరాత్రులను జరుపుకోవాలని ఇబ్రహింపట్నం ఎసిపి కెపిపి రాజు అన్నారు.సోమవారం యాచారం మండల పరిధిలోని కిషన్ పల్లి గ్రామంలో వినాయక మండపాలను అయన సందర్శించారు.ఈ సంధర్భంగా ఎసిపి రాజు మాట్లాడుతూ ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని మండప నిర్వాహకులను కోరారు. ఈకార్యక్రమంలో యాచారం సిఐ శంకర్ కుమార్,పోలీస్ సిబ్బంది,మాజీ వార్డ్ మెంబర్ ఏనుక శేఖర్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాల రాజు యాదవ్,కాంగ్రెస్ గ్రామ శాఖ యువజన విభాగం అధ్యక్షులు దొంతమోని శ్రీకాంత్ గౌడ్,మాల్ గ్రామ శాఖ అధ్యక్షులు కలకొండ పర్వతాలు,తోకల వెంకటయ్య,ఆజ్జిలాపురం జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ ఎస్ కార్యకర్తకు పరామర్శ

భరోసా ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్



**డిండి, సెప్టెంబర్ 9 దేవరకొండ శాసనసభ న్యూస్ ప్రతినిధి** డిండి మండల కేంద్రానికి చెందిన బీఆర్ ఎస్ కార్యకర్త గిరమోని సైదులు ఇటీవల వెన్నెముక శస్త్ర చికిత్స చేసుకొని ఇంటికి వచ్చిన సందర్భంగా విషయం తెలుసుకొని సోమవారం కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్రకుమార్ పరామర్శించారు. కుటుంబ సభ్యులకు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డిండి మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు, పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీనివాస్,నాయకులు బలముల తిరుపతయ్య,ఎం డి రషీద్,పీర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపాల లక్ష్మీదేవి మృతి బాధాకరం

**నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**డిండి, సెప్టెంబర్ 9 దేవరకొండ శాసనసభ న్యూస్ ప్రతినిధి** డిండి మండలం చేరుకుపల్లి గ్రామానికి చెందిన ఆడపాల శేఖర్ రెడ్డి తల్లి లక్ష్మీదేవి మృతి బాధాకరమని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం డిండి మండలం చెరుకుపల్లి గ్రామంలో లక్ష్మీదేవి మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష్మీదేవి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు, డిండి పట్టణ అధ్యక్షులు గెలమోని శ్రీనివాస్,నాయకులు బొడ్డుపల్లి జయంత్,వెంకటేష్,తదితరులు ఉన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే, నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రామవత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ సెప్టెంబర్ 9-: శాసనసభ న్యూస్ ప్రతినిధి -** డిండి మండల కేంద్రానికి చెందిన %దీ=గా% కార్యకర్త గిరమోని సైదులు ఇటీవల వెన్నెముక శస్త్ర చికిత్స చేసుకొని ఇంటికి వచ్చిన సందర్భంగా విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్రకుమార్ పరామర్శించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమం లో మండల %దీ=గా% అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు, పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీనివాస్,నాయకులు బలముల తిరుపతయ్య,ఎం డి రషీద్,పీర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు

## అడపాల లక్ష్మీదేవి మృతి బాధాకరం

-నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ సెప్టెంబర్ 9 శాసనసభ న్యూస్ ప్రతినిధి -:** డిండి మండలం చేరుకుపల్లి గ్రామానికి చెందిన అడపాల శేఖర్ రెడ్డి తల్లి లక్ష్మీదేవి మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం డిండి మండలం చేరుకుపల్లి గ్రామంలో లక్ష్మీదేవి మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... లక్ష్మీదేవి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు, డిండి పట్టణ అధ్యక్షులు గెలమోని శ్రీనివాస్,నాయకులు బొడ్డుపల్లి జయంత్,వెంకటేష్,తదితరులు ఉన్నారు.

## తెలంగాణ మహోపాధ్యాయుడు కాళోజీ

-మహనీయుడి ఆశయాలను కొనసాగిద్దాం

-నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ సెప్టెంబర్ 9 శాసనసభ న్యూస్ ప్రతినిధి -:** కాళోజీ నారాయణరావు జీవితం దేశానికి ఆదర్శం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం దేవరకొండ పట్టణంలో కాళోజీ జయంతి వేడుకలలో పాల్గొని ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....తెలంగాణ ముద్దు బిడ్డ కాళోజీ విశ్వమానవుడు, విశ్వకవి,మహెూపాధ్యాయుడు అని ఆయన కొనియాడారు.జీవిత పయనంలో ఏ సందర్భంలోనూ పదవులకు, డబ్బుకు ఆయన లొంగలేదని పేర్కొన్నారు. కాళోజీ లాంటి ఉన్నతమైన వ్యక్తిత్వాల వారు నేటి తరానికి ఆదర్శం అని ఆయన అన్నారు. మహెూన్నత వ్యక్తిత్వానికి కొలమానం లేదని అన్నారు.అస్తిత్వం కోసం జాతిని జాగృతం చేసిన ప్రజాకవి, మహనీయుడు కాళోజీ నారాయణరావు అని, ఆయన జీవితం దేశానికే ఆదర్శమన్నారు.కాళోజీ కళా క్షేత్రం కోసం 3 ఎకరాల స్థలం తో పాటు 12 కోట్ల రూపాయలను తెలంగాణ తోలి ముఖ్యమంత్రి కేసీఆర్ కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. నైతిక విలువలు, మానవత్వం అంతరించి పోతున్న ప్రస్తుత తరుణంలో కాళోజీ వంటి మహనీయులు మళ్లీ పుట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిండి మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,గాజుల రాజేష్,వేముల రాజు,రమావత్ మోహన్ కృష్ణ,బొడ్డుపల్లి కృష్ణ,రేపాని ఇద్దయ్య, జనీబాబా,గెలమోని శ్రీను,బాబా,చంద్రమౌళి, పొట్ట మధు,మైనంపల్లి ప్రవీణ్,గండూరి లక్ష్మణ్, శ్రీను,తదితరులు ఉన్నారు.

## గణేష్ నవరాత్రులు శాంతంగా జరుపుకోవాలి



**చింతపల్లి, సెప్టెంబర్ 9 శాసనసభ న్యూస్ ప్రతినిధి** శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో గణేశుడి నవరాత్రులను జరుపుకోవాలని చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ భీనమోని యాదయ్య అన్నారు.సోమవారం చింతపల్లి మండల కేంద్రంలోని వినాయక మండపాలను అయన సందర్శించారు.ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని మండప నిర్వాహకులను కోరారు. వృద్ధులు, చదువుకునే విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా తక్కువ శబ్ద కాలుష్యం వచ్చేలా మైక్ సెట్ లు, స్పీకర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకే సౌండ్ సిస్టం వినియోగించాలని అన్నారు. 24 గంటలు మండపంలో ఓ వాలంటీర్ ను నియమించుకోవాలని, ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే ముందస్తుగా రెండు బకెట్ల నీరు ఉంచుకోవాలన్నారు.మద్యం తాగకూడదని, అసభ్యకర నృత్యాలు చేయొద్దని అన్యవతస్తులను కించపరిచేలా ప్రసంగాలు చేయవద్దని సూచించారు. మండపాల వద్ద అనుమానిత బ్యాగులు,వస్తువులు, వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో పిల్లి వెంకన్న, నాళ్ల శివకుమార్, మోర వెంకటరమణ, దాచేపల్లి మధు, కోటేష్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో బిటిరోడ్డు గుంతలు పూడ్చిన మాజీ సర్పంచ్

**తీదేడు గ్రామ మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి**

**చింతపల్లి, సెప్టెంబర్ 9 శాసనసభ న్యూస్ ప్రతినిధి** చింతపల్లి మండలం పలు గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన శూన్యమనే చెప్పాలి. పలు గ్రామాల ప్రజలు ఎన్ని వినతులు ఇచ్చినా గ్రామపంచాయతీలో డబ్బులు లేవని, మేమేం చేయాలని మాట దాటవేస్తున్న అధికారులు. ఇలా అయితే గ్రామాల పరిస్థితి ఏంటి? అభివృద్ధి పథంలో గ్రామాలు అనే మాట పోయి అభివృద్ధికి ఆమడ దూరంలో గ్రామాలు అని చెప్పవలసి వచ్చే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో చింతపల్లి మండల పరిధిలోని తీదేడు ఎక్స్ రోడ్ నుండి గ్రామానికి వెళ్లే బీటి రోడ్ గుంతల మయంగా మారింది. గతంలో వేసిన బీటీరోడ్లుకు గత పది సంవత్సరాల నుండి నిధులు మంజూరు చేయకపోవడంతో చింతపల్లి మండలంలోని తీదేడు నెల్వలపల్లి, తిరుమలాపురం, గడియ గౌరారం, కురంపల్లి, కిష్టరాయనపల్లి, వింజమూర్, హమంతాలపల్లి, మల్లారెడ్డిపల్లి, చింతపల్లి గ్రామాల్లోని బీటీ రోడ్లు పూర్తిగా వర్షాలకు గుంతల మాయంగా మారాయి. సేవా దృక్పథంతో పదవి ఉన్న లేకున్నా తన గ్రామానికి తన వంతు సహాయ సహకారం అందించాలనే ఉద్దేశంతో తీదేడు గ్రామమాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి సర్పంచ్ పదవి పూర్తయి ఆరు నెలలు అయినప్పటికీ తన గ్రామం పై ఉన్న ప్రేమ తో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నప్పటికీ, తన సొంత ఖర్చులతో గుంతల మయంగా మారిన బీటీ రోడ్డుపై మట్టిని పోయించి. వాహన దారులకు ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రజల సంక్షేమం కోసం తన గ్రామ అభివృద్ధి కోసం తాను ఎల్లవేళలా ముందుండి గ్రామానికి సహాయ సహకారాలు అందిస్తానని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రజలు వారు గ్రామానికి చేస్తున్న సేవను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, దాసరి మారయ్య, మాజీ ఉప సర్పంచ్ ధరణి పతి రమణారావు, శ్రీను, కొరివి గిరి, మురళి, అంజయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కాళోజీ నారాయణరావు జీవితం దేశానికి ఆదర్శం

**తెలంగాణ మహోపాధ్యాయుడు కాళోజీ**

**దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.**

**దేవరకొండ, సెప్టెంబర్ 9 శాసనసభ న్యూస్ ప్రతినిధి** కాళోజీ నారాయణరావు జీవితం దేశానికే ఆదర్శమని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం దేవరకొండ పట్టణంలో కాళోజీ జయంతి వేడుకలలో పాల్గొని ఆయన చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముద్దు బిడ్డ కాళోజీ విశ్వమానవుడు, విశ్వకవి,మహోపాధ్యాయుడు అని ఆయనను కొనియాడారు.జీవిత పయనంలో ఏ సందర్భంలోనూ పదవులకు, డబ్బుకు ఆయన లొంగలేదని పేర్కొన్నారు. కాళోజీలాంటి ఉన్నతమైన వ్యక్తిత్వాల వారు నేటితరానికి ఆదర్శమని ఆయన అన్నారు. మహోన్నత



వ్యక్తిత్వానికి కొలమానం లేదని, అస్తిత్వం కోసం జాతిని జాగృతం చేసిన ప్రజాకవి, మహనీయుడు కాళోజీ నారాయణరావు అన్నారు. కాళోజీ కళాక్షేత్రం కోసం 3 ఎకరాల స్థలం తో పాటు 12 కోట్ల రూపాయలను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. నైతిక విలువలు, మానవత్వం అంతరించి పోతున్న ప్రస్తుత తరుణంలో కాళోజీ వంటి మహనీయులు మళ్లీ పుట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిండి మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,గాజుల రాజేష్,వేముల రాజు,రమావత్ మోహన్ కృష్ణ,బొడ్డుపల్లి కృష్ణ,రేపాని ఇద్దయ్య, జనీబాబా,,బాబా,చంద్రమౌళి%అ%, పొట్ట మధు,మైనంపల్లి ప్రవీణ్,గందూరి లక్ష్మణ్, శ్రీను,తదితరులు ఉన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న బండాలేమూర్ పోర్లగడ్డ రోడ్డును రిపేర్ చేయాలి









**ఆగిపోయిన ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి.**

**మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ**


**మంచాల, సెప్టెంబర్ 9 శాసనసభ న్యూస్ ప్రతినిధి** ఇటీవల కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న మంచాల మండలం బండలేమూర్ పోర్లగడ్డ రోడ్డును రిపేర్ చేసి ఆగిపోయిన ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని బండలేమూర్ మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నేడు ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ బండలేమూరు పొర్లగడ్డ తండ రోడ్డు రెండు జిల్లాలో ని ఇబ్రహింపట్నం, మంచాల, నారాయణపురం,గట్టుప్పల్ ,చౌటుప్పల్,మర్రిగుడ మండలాల్లోని అనేక గ్రామాల ప్రజలకు రవాణా మార్గంగా ఉందని చెప్పారు. ఈ రోడ్డు వెంట అర్ టీ సి బస్సులు కూడా నడుస్తుండడంతో ప్రజలకు రవాణా సౌకర్యంగా ఉంది అన్నారు. ఈ రోడ్డు కంకర, మట్టి రోడ్డు కావడంతో తరుచూ వర్షాలకు ఓర్రెలు గుంతలుపడి వాహనాలు నడవలేక పోతున్నాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు గుంతలు, వర్రెలు పడి రోడ్డు చెడిపోవడంతో రెండు రోజులుగా ఆర్టీసీ బస్సులు కూడా ఆగిపోయాని చెప్పారు. అప్పుడప్పుడు గ్రామస్థులు స్వంత డబ్బులతో తాత్కాలికంగా గుంతలు పూడిచారు. కానీ పెద్ద పెద్ద వొర్రెలు పడడంతో పూడ్చలేకతున్నరని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ స్పందించి ఈ రోడ్డుపై మట్టి పోసి రిపేర్ చేయాలని కోరారు ఈ రొడ్డును రిపేరు చేయించి ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని పోచమోని కోరారు

# వినాయకుని పూజలో పాల్గొన్న సంతోష్ యాదవ్

**-డీజే సౌండ్ సిస్టం బాక్సులు వితరణ..**

**-ప్రజలు సుఖశాంతులతోఉండాలి..**

**మర్రిగూడ, సెప్టెంబర్ 09(శాసన సభ ) :** మర్రిగూడ మండల పరిధిలోని యరగండ్ల పల్లి గ్రామంలో ని బొడ్రాయి బజారు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం లో గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం వల్లముల సంతోష్ యాదవ్ పూజలో పాల్గొని డీజే సిస్టం బాక్సులు వితరణ చేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని గణనాథున్ని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం యూత్ సభ్యులు సంతోష్ యాదవ్ ను శాలువాతో సన్మానించారు . యూత్ కమిటీ సభ్యులు మైలారం పాండు,సూరు అబ్బయ్య, కందుకూరి శ్రీను, ముద్దం



చిన్న వెంకటయ్య, యుద్ధం నరసింహ, ముద్దం పెద్ద వెంకటయ్య ,యాట నరేష్, కందుకూరు శేఖరు, కందుకూరి మహేష్, కందుకూరి సాయి ,దేరంగుల తిరుమలేషు,మైలారం అంజయ్య,ఉప్పునూతల అబ్బయ్య,మైలారం వెంకటయ్య మావిళ్ళ వెంకటయ్య, ఉప్పునూతల చరణ్ తదితరులు ఉన్నారు.




## ప్రజావాణికి వినతుల వెల్లువ



**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సెప్టెంబర్ 9 శాసనసభ న్యూస్ ప్రతినిధి** సోమవారం సమీకృత రంగారెడ్డి జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (70) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా రెవెన్యూ అధికారి సంగీతకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని అన్నారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శునకాల దాడిలో రెండు మేకలు మృతి

**పలు గ్రామాలలో శునకాలు స్వైర విహారం చేస్తున్నా పట్టించుకోని సంబంధిత అధికారులు**



**చింతపల్లి,సెప్టెంబర్ 9 శాసనసభ న్యూస్ ప్రతినిధి** వీధి కుక్కల దాడిలో రెండు మేకలు మృత్యువాత పడిన సంఘటన చింతపల్లి మండలంలో చోటుచేసుకుంది. వివరాలోకి వెళితే చింతపల్లి మండలం జరుపులతండ గ్రామానికి చెందిన జర్పుల రామకోటి తన మేకలను పొలం కు తోలుకు పోతుండగా ఒక్కసారిగా 10 వీధి కుక్కలు మేకల పై దాడిచేసి తీవ్రంగా గాయపరచడంతో రెండు మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. తనకున్న కొద్ది మేకలు రెండు చనిపోవడంతో జర్పుల కోటి సుమారు 15 వేల నష్టం వాటిల్లందని ఈ మేకలే నాకు జీవనాధారమని బోరన విలపించారు. మండలంలోని పలు గ్రామాలలో విచ్చలవిడిగ వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ పసిపిల్లలను, పెద్దలను సైతం గాయపరుస్తూ, ద్విచక్ర వాహనాలకు అడ్డుపడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. అధికారులు నిద్రమత్తు వీడి ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వీధి కుక్కలపై తగు చర్యలు తీసుకొని వీధి కుక్కల భారీ నుండి రక్షణ కల్పించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. పలుమార్లు పత్రికలలో వీధి కుక్కల గురించి ప్రచురించినా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదనే ఆరోపణలు ఉన్నాయి.

## గణపతి పూజలో కంకణాల వెంకట్ రెడ్డి దంపతులు



**చింతపల్లి, సెప్టెంబర్ 9 శాసనసభ న్యూస్ ప్రతినిధి** దైవచింతన తో మానసిక ప్రశాంతత మనశ్శాంతి నెలకొంటుందని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం చింతపల్లి మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజి చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా హిందూ ప్రజలు నవరాత్రి ఉత్సవాలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం తో స్నేహభావం పెంపొందడం తో పాటు హిందూధర్మ పరిరక్షణకు మన హైందవ ధర్మాన్ని కాపాడుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా చేపట్టడం మనం చేసుకున్న అదృష్టమన్నారు. వాడవాడలా గణేష్ విగ్రహాలను నెలకొల్పి భక్తి భవంతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం మనం చేసుకున్న పుణ్యమన్నారు. ప్రతి ఏటా నవరాత్రి ఉత్సవాలు పల్లె పల్లెన ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈఉత్సవ కార్యక్రమాలలో పాల్గొని దైవ కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ఉప సర్పంచ్ నక్కనమో ని ప్రేమలత పరమేష్, మల్లేష్, శ్రీను, వెంకట్ రెడ్డి, వెంకటయ్య, నరసింహ్మా, జంగయ్య, మల్లేష్ గౌడ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఇటీవల తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ గా ముదిరెడ్డి కోదండ రెడ్డి ఎన్నికైన సందర్భంగా సోమవారంనాడు చంద్రశేఖర్ గౌడ్ (మామ) ఆధ్వర్యంలో కోదండ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది. కలిసిన వారిలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గుండ్ల వెంకట్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం శ్రీధర్ రెడ్డి, త్యాళ్లపల్లి కృష్ణ, అలిబాయ్ మాజీబోర్డు మెంబెర్ ఉన్నారు.

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 9 శాసనసభ న్యూస్ ప్రతినిధి

# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి



**పెద్దపల్లి :** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈనెల 27న హైదరాబాద్ హరిహర కళాభవన్లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఘన సన్మాన కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణను జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ హాజరై కలెక్టరేట్ నుండి అమరవీరుల స్తూపం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం అమరవీరుల స్తూపం వద్ద పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గల్లీ నుండి ఢిల్లీ రాక అనేక పోరాటాలు చేసామని ఎన్నో అవమానాలు ఆటుపోటులు భరించుకుంటూ రాష్ట్ర సాధనలో క్రియాశీల కంగా వ్యవహరించామని రాష్ట్రం వస్తే తమ జీవితాలు , ప్రజల జీవితాలు బాగుపడతాయని ఎన్నో ఆశలతో రాష్ట్రాన్ని సాధించుకుంటే గత కేసీఆర్ ప్రభుత్వం ఉద్యమకారులను పూర్తిగా విస్మరించిందన్నారు. ఉద్యమకారులు ఆర్థికంగా, రాజకీయంగా నష్టపోయి జీవితాలే భారంగా బతుకుతున్నారని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని ఉద్యమకారులకు తగిన గౌరవం , సముచిత స్థానం కల్పించాలని కోరారు.


సీఎం రేవంత్ రెడ్డిపై తమకు పూర్తి విశ్వాసం ఉందని సీఎం , రాష్ట్ర మంత్రులు , ఎంపీలు , ఎమ్మెల్యేలు ఉద్యమకారుల సంక్షేమంపై ఆలోచించాలని కోరారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న ఉద్యమకారులు 27న హైదరాబాద్ హరిహర కళాభవన్లో జరిగే ఉద్యమకారుల ఘన సన్మాన కార్యక్రమానికి భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు , పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఈ జిల్లా ఉద్యమకారులకు అండగా నిలవాలని చీమ శ్రీనివాస్ అన్నారు. తమ జీవితాలను త్యాగం చేస్తేనే ఈ రాష్ట్ర ఏర్పడిందని మన నీళ్లు నిధులు నియామకాల కోసమే పోరాటం చేశామని గుర్తు చేశారు. ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి న్యాయం జరిగే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో చంద్రకళ నూనె రాజేశం , శంకర్ , సురేందర్ , సుధాకర్ , రవి, భాస్కర్, రాజు, సదాశివ , కుమారస్వామి శ్రీనివాస్ , రాములు , కనకయ్య , సదానందం , అంజి , ధనుంజయ్ , గగన్ , మల్లయ్య , తిరుపతి , చంద్రయ్య ,కోమరయ్య , సమయ్య ,కిటస్వామి , రౌతు సందీప్ మరియు తెలంగాణ ఉద్యమ నాయకులు , నాయకురాలు భారీగా పాల్గొన్నారు.

# సాహితీ సమరానికి నిలువెత్తు నిదర్శనం కాళోజీ

**మంత్రి జూపల్లి కృష్ణారావు**

**రవీంద్రభారతీలో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు**




పద్మవిభూషణ్ కాళోజీ నారాయణ రావు.. తెలంగాణ సాహిత్యానికి సాహితీ సమరానికి నిలువెత్తు నిదర్శనమని, తెలంగాణ యాసకు, భాషకు జీవంపోసి ప్రజా ఉద్యమాలకు ఊపిరిలూదిన మహానీయుడు కాళోజీ నారాయణరావు అని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కాళోజీ నారాయణరావు 108వ జయంతి వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజీ - మానవతా విలువలు అనే అంశంపై రవీంద్రభారతిలో నిర్వహించిన కవి సమ్మేళన కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం కాళోజి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక ఉద్యమకారునిగా, కవిగా తెలంగాణ సమాజానికి కాళోజీ చేసిన సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. అన్యాయం ఎక్కడ జరిగినా కాళోజీ గళమెత్తేవారని, అసమానతలు, దోపిడీ, నిరాదరణకు గురవుతున్న వారిలో ఆయన కలం చైతన్యాన్ని నింపిందని గుర్తు చేశారు. ముఖ్యంగా స్థానిక భాషకు ప్రాధాన్యతనిచ్చి ఎవరి వాడుక భాషను వారు రాయాలని, ఇతరుల భాషను అనుకరించే బానిస భావన పోవాలని, ఆయన తపించిన తీరుతో ప్రతి ఒక్కరిలో ఆత్మగౌరవం వెల్లుబికుతుందని అన్నారు. కాళోజీ కవితా సంకలనం 'నా గొడవ'లో ఆయన వ్రాసిన అనేక పద్యాలను ఆయన ఉటంకిస్తూ ఆయన కవితాశక్తిని, బావుకతను, పోరాట ప్రతిభను, తెలంగాణ తపనను ఈ సందర్భంగా మంత్రి జూపల్లి గుర్తుచేసుకున్నారు. తెలంగాణ భాషకు, యాసకు, సాహిత్యానికి చేసిన కృషికి గుర్తుగా కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోం దని వివరించారు. అంతటి మహానీయుడు తెలంగాణ గడ్డపై పుట్టడం మనందరికి గర్వకారణమని కొనియాడారు. ప్రజల గొంతుకగా జీవితాంతం బతికిన కాళోజీ చిరస్మరణీయులని.. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాళోజిలో ఉన్న ప్రశ్నించే తత్వాన్ని, ధైర్యాన్ని ప్రతీఒక్కరూ అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్యకార్యదర్శి వాణిప్రసాద్, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నమోజు బాలాచారి, సాంస్కృతిక శాఖ సంచాలకులు డా,మామిడి హరికృష్ణ, ప్రజావాగ్గేయకారుడు అందెశ్రీ, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ డా. నల్లగుంట్ల యాదగిరి రావు, నేటి నిజం పత్రిక సంపాదకులు బైసా దేవాదాసు పాల్గొన్నారు.

## ఘాన్సీమియా గూడ గ్రామస్తుల అందోళన

**రంగారెడ్డి :** శంషాబాద్ మండల పరిధిలోని గాన్సీ మియాగూడ లె గ్రామస్తులు ధర్నాకు దిగారు. బెంగళూరు జాతీయ రహదారి 44 వద్ద బైఠాయి చారు. మహిళలు వృద్ధులు పెద్ద ఎత్తున రోడ్డు పైకి ప్లేకార్డు లతో ధర్నాకు దిగారు. గ్రామస్తులకు ఎలాంటి సమాచారం లేకుండా గ్రామ సభ పెట్టినట్లుగా తీర్మానాలు చేసిన కార్యదర్శి పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా గ్రామం 80% గ్రామీణ ప్రాంతంగా ఉందని ఎలాంటి అభివృద్ధి జరగలేదు, మా ఊరుపల్లెటూరుగా ఉన్న గ్రామాన్ని గ్రేటర్ హైదరాబాద్ లో కలిపితే మాకు చాలా ఇబ్బం దులు ఎదురతాయని మహిళలు వృద్ధులు అందరూ వ్యతిరేకిస్తున్నారు. ఒకవేళ మా ఊరిని గ్రేటర్ హైదరాబాద్లో కలిపితే మేము మందు డబ్బాలతో ఆత్మహత్యలు చేసుకోవడానికి కూడా వెనుకడమని హెచ్చరించారు.

## 16వ అర్థిక సంఘం భేటీలో పాల్గోన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

**హైదరాబాద్ :** సోమవారం జరిగిన 16 వ ఆర్థిక సంఘం సమావేశంలో ఫైనాన్స్ శాఖ ప్రత్యేక రదాన కార్యదర్శి రామకృష్ణ రావు, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ పాల్గోన్నారు. జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, జలమండలి ఎం .డి అశోక్ రెడ్డి హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని రకదే తనజీ, నిజామాబాద్ మేయర్ నీతూ కిరణ్, ఫీర్జాదిగూడా మేయర్ అమర్సింగ్, బాదంగా పేట మేయర్ చిగురింత పారిజాత, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ లతో కలిపి 17 మున్సిపాలిటీల సభ్యులు హాజరయ్యారు.


# 1097 మందిపై ఎన్నికలపై అనర్హత

**నల్గొండ :** రాష్ట్ర ప్రభుత్వం తాజాగా స్థానిక సంస్థల ఎన్నికల కోసం కసరత్తు చేస్తోంది. ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు స్థానిక నేతలు ఎప్పటి నుండో సన్నాహాలు చేసుకుంటున్నారు. అయితే కొందరికి ఓ చిక్కు సమస్య పోటీకి అనర్హులుగా చేసింది. 2019లో నల్లగొండ జిల్లాలో మూడు విడతలుగా ఎన్నికలు జరిగాయి. జనవరిలో పంచాయతీలకు, ఏప్రిల్, మే నెలలో ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులకు ఎన్నికలు జరిగాయి. పంచాయతీరాజ్ 2018 చట్టం నిబంధనల మేరకు 45 రోజుల్లో ఎన్నికల సంఘానికి ఓడిన, గెలిచిన అభ్యర్థులు ఆయా ఎంపీడీవోలకు లెక్కలు సమర్పించాల్సి ఉంటుంది. ఓడిపోయామని కొందరు, అవగాహన లేక మరికొందరు లెక్కలు చూపలేదు. దీంతో నల్లగొండ జిల్లాలో 1097 మందిపై ఎన్నికల్లో పోటీచేయకుండా ఎన్నికల సంఘం 2021లో నిషేధం విధించింది. గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్తు ఎన్నికల్లో పోటీ చేసి ఎన్నికల ఖర్చు వివరాలు అందజేయక నిషేధం బారిన పడిన అప్పటి అభ్యర్థులు ఇప్పుడు పోటీకి ఉవ్విళ్లూరుతున్నారు.గ్రామ పంచాయతీల పాలక మండళ్ల పదవీ కాలం ఫిబ్రవరి 4కు ముగిసింది. మండల, జిల్లా పరిషత్ లకు జూన్ పదవీకాలం ముగిసిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం గడువులోగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించలేదు. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఆలస్యమవుతోంది. అయితే తాజాగా ప్రభుత్వం తాజాగా స్థానిక సంస్థలు ఎన్నికల నిర్వహణ కోసం కసరత్తు చేస్తోంది. ఎన్నికల వివరాలు సమర్పించని నేతలపై ఎన్నికల సంఘం విధించిన మూడేళ్ల సమయం 2024 జులైతో ముగిసింది. నల్లగొండ జిల్లాలో సర్పంచులు16, వార్డు సభ్యులు1021, ఎంపీటీసీ సభ్యులు 54, జడ్పీటీసీ సభ్యులు ఆరుగురు అనర్హత వేటు పడి ఉన్నారు. ప్రభుత్వం.. ఒకవేళ స్థానిక సంస్థల ఎన్నికలు గడువులోగా నిర్వహించి ఉంటే వారికి పోటీ చేసే అవకాశం లేకపోయేది. పోటీకి అవకాశం రావటం, రిజర్వేషన్లు కూడా మారబోతున్నాయన్న సంకేతాలతో అభ్యర్థులు బలం, బలగాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. మొత్తం మీద వీరికి ఆలస్య అమృతమైంది.

## ఐక్యమతంతో ఆదివాసీలు

**అదిలాబాద్ :** ఆదివాసీలు పోరాటానికి వెనుకాడరు. అనుకుంటే సాధించే వరకు పోరాటం ఆపరు. ఐకమత్యానికి కేరాఫ్ అడ్రస్ ఆదివాసీలు. అందుకు నిదర్శనం ఇంద్రవెల్లి ఘటన. ఇప్పటీ ప్రభుత్వంతో అనేక విషయాల్లో ఆదివాసీలు పోరాటాలు చేస్తూనే ఉన్నారు. ఐకమత్యం అంటే తరుచు ఆదివాసులే గుర్తుకు వస్తారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో.. వారు ఏదైనా అనుకుంటే నెరవేర్చుకునే వరకు పోరాటం ఆపరు, వారు వారి గ్రామ పెద్దల మాటలను తప్ప వేరే వారి మాటనే వినరు అని పేరు. ఆదివాసీలను ఒప్పించాలంటే చాలా చాలా కష్టతరం అని చెప్పుకుంటారు. ఒకసారి ఆదివాసీలు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు అంటే ఇక ఆ పని పూర్తయ్యే వరకు వారి పోరాటం ఆగదని అధికారులు, రాజకీయ నాయకులు చర్చలు చేస్తుంటారు. నిత్యం కొమురం భీమ్ పోరాట స్ఫూర్తిని నింపుకుంటూ కొనసాగుతారు ఈ ఆదివాసీలు.జల్, జంగల్, జమీన్ అనే నినాదంతో ఆదివాసులు తమ హక్కుల కోసం ఇంద్రవెల్లిలో శాంతియుతంగా సమావేశం జరుపుతుండగా పోలీసులు జరిపిన కాల్పుల్లో ఆదివాసులు అమరులు కాగా, మరికొందరు రక్తపు మడుగులో ప్రాణాలను అరచేతిలో పట్టుకొని పుట్టకొకడు, గుట్టకొకడు వెళ్లి ప్రాణాలను రక్షించుకున్నారు. ఆ సంఘటనకు సరిగ్గా ఏప్రిల్ 20 నాటికి 43 ఏండ్లు అయ్యింది.ఏజెన్సీ పరిధిలోని ఇంద్రవెల్లిలో 1981 ఏప్రిల్ 20న అప్పటి రైతు కూలీ సంఘం, పోర్క దొరలు (ప్రస్తుత పీపుల్స్ వార్) ఆదివాసులు ఎదుర్కొంటున్న భూసమస్యలు, అటవీ అధికారుల వేధింపులు, పంటలకు గిట్టుబాటు ధర లేక దళారుల మోసాలు తదితర సమస్యల పరిష్కారానికి ఇంద్రవెల్లి సమీపంలోని హీరాపూర్ లో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి.




**జయశంకర్ భూపాలపల్లి :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింతగా బలపడుతోందని, దీని ప్రభావంతో రానున్న రెండు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, రెండు రోజులు జిల్లా యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడీఓలు కార్యస్థానాల్లో అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాకు వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించిందని జిల్లా యంత్రాంగం సూచనలను పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలుఇండ్ల నుండి బయటకి రావొద్దని, ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. వరద నీరు చేరి ప్రమాదకరంగా ఉన్న రహదారుల్లో ప్రయాణాలు చేయొద్దని అట్టి రహదారుల్లో రవాణా నియంత్రణకు భారికేడింగ్, ట్రాక్టర్లు వంటి వాహనాలు అడ్డుపెట్టాలని యంత్రాంగాన్ని ఆదేశించారు. చెరువులు పటిష్ఠతను పరిశీలిస్తూ పరి రక్షణ చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, నదులు, చెరువులను చూసేందుకు ప్రజలు వెళ్ళొద్దని ప్రమాదం పొంచిఉందని ఆయన తెలిపారు. వర్షాలు తగ్గే వరకు వ్యవసాయ కూలీలు పనులకు వెళ్ళొద్దని తెలిపారు. పశువులను మేతకు వదలకుండా ఇంటి పట్టునే ఉంచాలని, ముంపు గ్రామాల్లో ఎత్తైన ప్రదేశంలో పశువులు ఉంచాలని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళొద్దని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విపత్తువేళ ప్రజల రక్షణలో భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా అకస్మాత్తుగా వాగులు, చెరువుల్లో నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఏదేని అత్యవసర సేవలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కలెక్టరేట్ నందు 24 గంటలు పనిచేయు విధంగా ఏర్పాటు చేసిన 9030632608, 18004251123 కంట్రోల్ రూము నంబర్లకు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు



**జయశంకర్ భూపాలపల్లి :** కాళోజి సాహిత్యం తెలంగాణ సమాజాన్ని ప్రభావితం చేశాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. కాళోజి జయంతిని పురస్కరించుకుని సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కాళోజి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాళోజి జయంతిని ప్రభుత్వం తెలంగాణ భాషాదినోత్సవంగా ప్రకటించినట్లు తెలిపారు. కాళోజి సామాన్య నిరాడంబర జీవితం గడిపారని అన్నారు. గుర్తింపు కావాలని ఏనాడు ఆయన కోరుకోలేదని, జీవితకాలం ఆత్మగౌరవంతో బతికారని, అన్యాయాన్ని ఎదిరించి నిజాం వ్యతిరేక పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు.స్వతంత్ర భారత పోరులోనూ, తెలంగాణ ఉద్యమంలోనూ ఎంతో చురుకుగా పాల్గొని జైలుకు వెళ్లారని అన్నారు. ఎమర్జెన్సీని ప్రశ్నిస్తూ కవితలు రాసిన ఏకైక వ్యక్తి కాళోజినేనని తెలిపారు. తెలంగాణ భాష, యాస వేళాకోళానికి గురైతే బాధపడి, ప్రత్యేక తెలంగాణను సమర్థించి పోరాటం చేశారన్నారు. కాళోజి గొప్ప మానవతావాది, వైతాళికుడని, స్వచ్ఛమైన మనిషి అని కొనియాడారు. నిత్య సత్యవాక్యాలు ఆయన కవిత్వంలో ఎన్నో ఉన్నాయని, సాగిపోవుటే బ్రతుకు, ఆగిపోవుటే చావు అని, ఉదయం కానే కాదనుకోవడం నిరాశ, ఉదయించి అట్లాగే ఉండాలనుకోవడం దురాశని హెచ్చు తగ్గులున్న చోట చచ్చిపోవు సమభావం, సమభావం లేని చోట సామ్యవాదం అవుత ఇలాంటి మాటలు ఎన్నో అధికార దాహాన్ని, రాజ్యకాంక్ష వంటి ప్రజల గొడవలన్నీ నా గొడవలని అన్యాయాన్ని ఎదిరిస్తూ ప్రతి ఒక్కరి గుండెల్లో స్వేచ్ఛ పతాకాన్ని ఎగరేయాలని పరితపించిన ప్రజాకవి కాళోజి నారాయణ రావు అని తెలిపారు. కాళోజి కవిత్వం సమాజంలో జరిగిన, జరుగుతున్న సంఘటనలకు, ఎప్పటికప్పుడు స్పందించి చేసిన అభిప్రాయ ప్రకటనలేనని, నేను కవిని కావాలని కవిత్వం రాయలేదు, ఆనందమో, విషాదమో కలిగినప్పుడు నాకు తోచిన మాటలు రాశానని, అది విన్నవాళ్లకు నచ్చిందని, అందులో కవిత్వం ఉన్నదని నేను అనలేదని, ఉన్నదని మీరంటే సంతోషమే అనేవారని అన్నారు. మనిషిని కేంద్రంగా చేసుకొని, బతుకులు ఆధారం చేసుకుని రాసిందే ఆయన కవిత్వమని, తన మరణానంతరం పార్థివదేహాన్ని వరంగల్ కాకతీయ వైద్యకళాశాల విద్యార్థుల ఉపయోగం కోసమే దానం చేసిన గొప్ప వ్యక్తి కాళోజి నారాయణ రావు అని కొనియాడారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిని సత్కరించిన కాంగ్రెస్ నాయకులు



**జమ్మికుంట :** తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ గా నూతనంగా నియమించబడిన కోదండరెడ్డి,ని ఆదివారం రోజున హైదరాబాదులోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించిన కాంగ్రెస్ నాయకులు అనంతరం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కూడా వారి స్వగృహంలో కలిసి శాలువాలతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు, హుజురాబాద్ నియోజకవర్గం సీనియర్ నాయకులు స్వామి రెడ్డి, చెల్పూర్ మాజీ సర్పంచ్ మహేందర్ గౌడ్, తదితరులు ఉన్నారు ఈ సందర్భంగా ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు మాట్లాడుతూ రైతు పక్షపాతి రైతాంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం తపించే అపర భగీరథుడు భీష్మ పితామహుడు కోదండ రెడ్డిని తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ గా నియమించి నందుకు చాలా సంతోషంగా ఉందని వారికి శుభాకాంక్షలు తెలిపారు..

## మా నాన్న సూపర్ హీరో ఫస్ట్ లుక్ వైరల్

ఈ ఏడాది హరోంహర సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు సుధీర్‌బాబు. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న తాజా చిత్రం 'మా నాన్న సూపర్ హీరో'. ఇప్పటికే ఫాదర్స్ డేసందర్భంగా రిలీజ్ చేసిన ప్రీలుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ షేర్ చేశారు. చేతక్ బండిపై కూరగాయలు తీసుకెళ్తున్న సుధీర్ బాబు, స్కూల్‌కెళ్తున్న చిన్నారికి షేక్ హ్యాండ్ ఇవ్వడం ఫస్ట్ లుక్ పోస్టర్‌లో చూడొచ్చు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. 'లూసర్' వెబ్‌సిరీస్ ఫేం అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వి సెల్యులాయిడ్, సీఏఎమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. తండ్రీకొడుకుల అనుబంధం నేపథ్యంలో విభిన్న కథాంశంతో ఈ మూవీని తెరకెక్కించబోతున్నామని ఇప్పటికే క్లారిటీ ఇచ్చేశాడు దర్శకుడు. ఈ మూవీలో సాయిచంద్, షాయాజీషిండే, రాజు సుందరం, శకాంక్, ఆమని, హర్షిత్ రెడ్డి ఇతర నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీకి జై క్రిష్ సంగీతం అందిస్తుండగా..సునీల్ బలుసు నిర్మిస్తున్నారు.




## కిరణ్ అబ్బవరం క టీంకు దుల్కర్ సల్మాన్ సపోర్ట్




రాజావారు రాణివారు, ఎస్‌ఆర్ కళ్యాణమండపం సినిమాలతో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు కిరణ్ అబ్బవరం. ఈ టాలెంటెడ్ యాక్టర్ కాంపౌండ్ నుంచి వస్తోన్న పాన్ ఇండియా చిత్రం క సుజిత్-సందీప్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం 1970స్ ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం నేపథ్యంలో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా వస్తోంది. ఈ చిత్రం మలయాళ వెర్షన్‌కు సంబంధించిన క్రేజీ అప్‌డేట్ తెరపైకి వచ్చింది. క మూవీని కేరళలో మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ హోం ప్రొడక్షన్ హౌజ్ వేఫరెర్ ఫిలిమ్ విడుదల చేయనుంది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది దుల్కర్ సల్మాన్ టీం. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన కాన్సెప్ట్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. సరికొత్త కథాంశంతో క ఉండబోతున్నట్టు టీజర్ చెప్పకనే చెబుతోంది. క చిత్రంలో 2018 ఫేం తాన్వి రామ్, గం గం గణేశా ఫేం నయన్ సారిక ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఈ మూవీకి శ్యామ్ సీఎస్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. కిరణ్ అబ్బవరం నుంచి వస్తోన్న తొలి పాన్ ఇండియా సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

## ఒకే ఫ్రేమ్‌లో సందీప్ రెడ్డి వంగా, జూనియర్ ఎన్టీఆర్



అర్జున్ రెడ్డి సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు సందీప్ రెడ్డి వంగా తొలి సినిమాతోనే నెట్టింట హాట్ టాపిక్‌గా మారాడు. ఇక రణ్‌బీర్‌కపూర్‌తో తెరకెక్కించిన యానిమల్ వసూళ్ల వర్షం కురిపించింది. ఈ క్రేజీ డైరెక్టర్ స్టార్ యాక్టర్ జూనియర్ ఎన్టీఆర్ తో కలిసి ఉన్న ఫొటో ఒకటి ఇప్పుడు నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. తారక్ నటించిన దేవర ట్రైలర్‌ను సెప్టెంబర్ 10న గ్రాండ్‌గా లాంచ్ చేయబోతున్న విషయం తెలిసిందే. సందీప్ రెడ్డి వంగా, తారక్ చర్చించుకుంటున్న స్టిల్ చూసిన మూవీ లవర్స్.. ఏంటీ ఈ ఇద్దరు సినిమాకు ఏమైనా ప్లాన్ చేస్తున్నారా..? అంటూ మాట్లాడుకుంటున్నారు. అయితే ఈ క్రేజీ సెలబ్రిటీల కలుసుకోవడం వెనుక సీక్రెట్ ఏమీ లేదని.. ఇద్దరిదీ కేవలం సరదా డిస్కషన్ మాత్రమేనని ఇన్‌సైడ్ టాక్. ఇదిలా ఉంటే అభిమానులు మాత్రం అర్జున రెడ్డి దర్శకుడు తారక్ కోసం సెన్సేషనల్ స్టోరీ రాయాలని భావిస్తుండగా.. మరి రానున్న రోజుల్లో ఈ ఇద్దరి కాంబోలో సినిమా ఏమైనా వస్తుందేమో చూడాలి. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న దేవర రెండు పార్టులుగా రాబోతుండగా.. పార్టు 1 సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. సైఫ్ అలీఖాన్, ప్రకాశ్ రాజ్, షైన్ టామ్ చాకో, శ్రీకాంత్, మురళీ శర్మ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



## విజువల్ ట్రీట్‌గా సుబ్రహ్మణ్య

నటుడు, డబ్బింగ్ ఆర్టిస్ట్ పి.రవిశంకర్ తన దర్శకత్వంలో 'సుబ్రహ్మణ్య' సినిమాతో తన కుమారుడు అద్వరుని హీరోగా పరిచయం చేస్తున్నారు. ఎస్‌జి మూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై తిరుమల్ రెడ్డి, అనిల్ కడియాల ఈ సోషియో ఫాంటసీ అడ్వెంచర్‌ను నిర్మిస్తున్నారు. ప్రవీణ కడియాల, రామలక్ష్మి సమర్పణలో ఇటీవల విడుదల చేసిన ప్రీ-లుక్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. వినాయక చతుర్థి సందర్భంగా నిర్మాతలు ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. కన్నడ సూపర్ స్టార్ డా. శివ రాజ్‌కుమార్ లాంచ్ చేసిన పోస్టర్‌లో అద్వరుని టైటిల్ రోల్‌లో సుబ్రహ్మణ్యగా పరిచయం చేశారు. విజువల్ ట్రీట్‌లా ఉన్న ఫస్ట్ లుక్ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ చిత్రం ఇప్పటికే 60% నిర్మాణాన్ని పూర్తి చేసుకుంది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ముంబయిలోని ప్రముఖ రెడ్ చిల్లీస్ స్టూడియోలో శరవేగంగా జరుగుతున్నాయి. ముంబై, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నుంచి ప్రముఖ స్టూడియోలలో వీఎఫ్ఎక్స్, సీజీ పనులు జరుగుతున్నాయి. పాన్ ఇండియా మూవీగా తెలుగు, కన్నడ, తమిళం, మలయాళం, హిందీభాషల్లో విడుదల కానుంది. ఈ చిత్రానికి దర్శకత్వం: పి.రవిశంకర్, సంగీతం: రవి బస్రూర్, డిఓపి: విఘ్నేష్ రాజ్, ఎడిటర్: విజయ్ ఎం కుమార్, ప్రొడక్షన్ డిజైనర్: ఉల్లాస్ హైదూర్.



## మరో ఫ్లాప్ నుండి తప్పించుకున్న శ్రీలీల!?

శ్రీ లీల... స్టార్ హీరోయిన్. అతి చిన్న వయసులో స్టార్ స్టేటస్ అందుకున్న హీరోయిన్, ఆ మాటకు వస్తే తెలుగు అమ్మాయి కూడా ఈ అందాల భామ అని చెప్పాలి. 'పెళ్లి సందడి'తో శ్రీ లీల తెలుగు చిత్రసీమలో కథానాయికగా అడుగు పెట్టారు.అయితే... అప్పటికే ఆవిడ కన్నడలో సినిమాలు చేశారు. 'పెళ్లి సందడి' తర్వాత శ్రీ లీల వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. వరుస సినిమాలు చేశారు. ఇప్పుడు ఆవిడకు హిందీ, తమిళసినిమా అవకాశాలు వస్తున్నాయి. త్వరలో తమిళ తెరకు శ్రీ లీల పరిచయం కానున్నారని సమాచారం. శివ కార్తికేయన్ సినిమాతో తమిళ తెరకు శ్రీ లీల. తెలుగు ప్రేక్షకులకు సైతం సుపరిచితుడైన తమిళ కథానాయకుడు శివ కార్తికేయన్. 'రెమో', 'వరుణ్ డాక్టర్', 'డాన్' సినిమాలతో తెలుగులోనూ ఆయన విజయాలు అందుకున్నారు. 'జాతి రత్నాలు' ఫేమ్ కేవీ అనుదీప్ దర్శకత్వంలో 'ప్రిన్స్' సినిమా చేశారు. ఇప్పుడు ఆయనకు జంటగా తమిళ చలన చిత్ర పరిశ్రమకు శ్రీ లీల పరిచయం అవుతున్నారని సమాచారం. ఇదిలాఉంటే శ్రీలీల ఒక ఫ్లాప్ సినిమా నుంచి తప్పించుకుందని తెలుస్తుంది. కోలీవుడ్ స్టార్ హీరోదళపతివిజయ్ వెంకట్ ప్రభు కాంబినేషన్ లో వచ్చిన గోట్ సినిమా ఈమధ్యనే రిలీజైంది. ఈ సినిమాలో త్రిష ఒక స్పెషల్ సాంగ్ రిలీజ్ చేసింది. ఈ సాంగ్ కి ముందు శ్రీ లీలని అనుకున్నారు స్టార్ సినిమా అంటే నో చెప్పకుండా చేయాల్సి ఉన్నా కూడా శ్రీలీల మాత్రం అందుకు నిరాకరించింది.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918